తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 320 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం ఫిబ్రవరి 27, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



☛ప్రధాని నరేంద్ర మోడీని కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ☛వివిధ అభివృద్ధి పనులకు రూ.20 వేల కోట్ల సాయం అందించాలని విజ్ఞప్తి ☛రాష్ట్రంలోని పలు అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లిన సీఎం ☛సీఎంతో పాటు పాల్గొన్న రాష్ట్ర ఐటీ మంత్రి దిద్దిళ్ల శ్రీధర్ బాబు

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు

# అనుమతి ఇవ్వండి

**న్యూఢిల్లీ,హైదరాబాద్,ఫిబ్రవరి26(తెలుగు - వెలుగు):** మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి తేవడానికి ఉద్దేశించిన మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన 5 కారిడార్లను ప్రతిపాదించామని వివరించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీని వారి నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు(ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధాన మంత్రిని కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రధాన మంత్రికి తెలిపారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని వివరాలు 2లో

# గరళకంఠుడి కృప అందరిపై ఉండాలి

● రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి26(తెలుగు - వెలుగు):** రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు గరళకంఠుని దీవెనలు ఉండాలని ప్రార్థించారు. పవిత్ర శివరాత్రి సందర్భంగా శివ భక్తులు ఉపవాస దీక్షను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించడం హిందూ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకుందని కేసీఆర్ అన్నారు. దేశ వ్యాప్తంగా శివాలయాలు, భక్తుల శివనామస్మరణతో మారుమోగుతాయని అన్నారు. గరళాన్ని తన కంఠంలో దాసుకుని ముల్లోకాలను కాపాడుతున్న ఆ ఉమా శంకరుని కరుణాకటాక్షాలు తెలంగాణ ప్రజలకుండాలని ఆకాంక్షించారు. సుఖ శాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని కేసీఆర్ ఆ మహాశివున్ని ప్రార్థించారు.

## ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి

# హైదరాబాద్

☛లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో ముందంజ
☛డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో మూడో స్థానంలో భారత్
☛బయో ఏషియా సదస్సు ముగింపు కార్యక్రమంలో కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి26(తెలుగు - వెలుగు):** హైదరా బాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బుధవారం బయో ఏషియా-2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే వివరాలు 2లో

# నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

☛ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు



**హైదరాబాద్,ఫిబ్రవరి26(తెలుగు - వెలుగు):** తెలంగాణ లో 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఈ ఎన్నికలు జరుగతనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని.. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు త్రిపాఠి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా.. 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. వివరాలు 2లో




# ఉద్దేశపూర్వకంగానే ఎపి అధికారుల డుమ్మా

**హైదరాబాద్,ఫిబ్రవరి26(తెలుగు - వెలుగు):** కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్‌లోని జలసౌధలో కేఆర్ఎంబీ సమావేశం జరిగింది. భేటీలో తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ పాల్గొన్నారు. ఈ సమావేశానికి కూడా ఏపీ నుంచి అధికారులు వివరాలు 2లో

## సొరంగంలో రెండ్రోజుల్లో

# ఆపరేషన్ పూర్తి

☛నిపుణులు అదేపనిలో ఉన్నారన్న ఉత్తమ్



**హైదరాబాద్,ఫిబ్రవరి26(తెలుగు - వెలుగు):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సొరంగమార్గంలో చిక్కుకున్న 8 మందిని కాపాడేందుకు .. రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాద స్థలికి చేరుకునేందుకు వివరాలు 2లో

# ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

☛మొత్తం 18,180 మందికి రూ. 6వేల చొప్పున జమ



**హైదరాబాద్,26(తెలుగు - వెలుగు):** తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వివరాలు 2లో

# జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన

☛దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం
☛బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి26(తెలుగు - వెలుగు):** నియోజక వర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలకు శాపంగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తం చేసిన ఆందోళనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ తెలిపారు. దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణను ఒక యజ్ఞంలా భావించి, దాన్ని విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శిక్షించాలని చూస్తోందా అని కేటీఆర్ ప్రశ్నించారు. 'జనాభా నియంత్రణలో వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

## నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎప్పటికప్పుడు మానిట రింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు. విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడూతూ.. దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. డిస్టిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని అన్నారు.వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని.. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలించేటప్పుడు జిపిఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని.. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్టాం÷-రగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు. స్టాం÷-రగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని అన్నారు ఎస్పీ శరత్ చంద్ర పవార్.

## ఉద్దేశపూర్వకంగానే ఎపి అధికారుల డుమ్మా

(మొదటి పేజీ తరువాయి)

హాజరుకాక పోవడంతో గురువారం మరోమారు సమావేశం కావాలని నిర్ణయించారు. ఏపీ అధికారులు హాజరుకాక పోవడంపై రాహుల్ బొజ్జా అసంతృప్తి వ్యక్తం చేశారు. బోర్డు సమావేశం ఏర్పాట్లు చేస్తే.. ఉద్దేశపూర్వకంగానే ఏపీ అధికారులు రాలేదని పేర్కొన్నారు. తన వాదనలు రికార్డు చేసి కేంద్రానికి పంపాలని కోరారు. శ్రీశైలం, సాగర్ నుంచి మే వరకు తమకు 55 టీఎంసీల నీరు కావాలని ఇప్పటికే ఏపీ సర్కారు ప్రతిపాదించింది. శ్రీశైలం, సాగర్ నుంచి మే వరకు తమకు 63 టీఎంసీల నీరు కావాలని తెలంగాణ కోరింది.

## సొరంగంలో రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు వివరించారు. దేశ సరిహద్దుల్లో టన్నెల్స్ నిర్మించే నిపుణులు, ఎక్కడ టన్నెల్ ప్రమాదం జరిగినా సహాయక చర్యల్లో పాల్గొన్న ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకొచ్చి వారి సాయం తీసుకుంటు న్నామని తెలిపారు. 'సహాయక చర్యలు మరింత వేగవంతం చేస్తున్నాం. గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి దెబ్బతిన్న టీబీఎంను వేరు చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పూడికలోకి వెళ్లాలని నిర్ణయించాం. మట్టి, నీరుతో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగించాలని నిర్ణయించాం. ప్రకృతి విపత్తునును రాజకీయం చేసి లబ్ధిపొందాలనుకునే వారి గురించి నేను మాట్లాడదల్చుకోలేదు. దేశ.. విదేశాల్లో ఉన్న టన్నెల్ ఎక్స్‌పర్ట్స్ సూచనలతో ముందుకెళ్తున్నాం. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని కాపాడటమే మా లక్ష్యం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## గోదావరిలో స్నానానికి వెళ్లి ఐదుగురు యువకులు మృతి

**తూర్పు గోదావరి,ఫిబ్రవరి26(తెలుగు - వెలుగు):** తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడిలో విషాదం చోటుచేసుకుంది. గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు మృతిచెందారు. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 11 మంది యువకులు గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో లోతుగా ఉన్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగిపోయారు.ఒకరినొకరు రక్షించుకునే ప్రయత్నంలో ఆ ఐదుగురూ గల్లంతై ప్రాణాలు కోల్పోయారు.సమాచారం అందు కున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతులు టి.పవన్ (17), పి. దుర్గాప్రసాద్ (19), పి.సాయి కృష్ణ (19), ఎ. పవన్ (19), జి.ఆకాశ్ (19) గా గుర్తించారు. వీరంతా కొవ్వూరు, తాళ్ల పూడి, రాజమహేంద్రవరంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు. యువకులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో విషాదఛాయలు అలముకున్నాయి. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ

**కామారెడ్డి,ఫిబ్రవరి26(తెలుగు - వెలుగు):** గురువారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్కేంద్రాల్లో సామగ్రిని పంపిణీ చేసినట్లు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డిలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో బుధవారం సామగ్రిని పంపిణీ చేసారు. ఎన్నికల సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలన్నారు. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం 29 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు 16,410 మంది, టీచర్? ఓటర్లు 2,011 మంది ఉన్నారని తెలిపారు.

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు అనుమతి ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానం సులభం అమవుతుందని, రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని కోరారు. తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డుతో పాటు రోడ్డును ఆనుకొని సమాంతరంగా రైలు మార్గం మంజూరు కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని, రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందన్నారు. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనుసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందచాలని కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని, సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనుమతించాలని కోరారు.

# ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం తమకుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి ఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ -25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషికారణంగానే ప్రగతి సాధిస్తున్నాం. 2014కు ముందు 'ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 2014 తర్వాత 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా దేశం పరివర్తనం చెందింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది. జీఎస్టీ అమల్లో అన్ని రంగాల పరిశ్రమలు లబ్ధి పొందాయి, ÷నాన్షియల్ ఇంక్లూజన్ కారణంగా.. మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి కూడా నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా భారత్‌లో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి. ఇటీవల కేంద్రం ప్రకటించిన బ్జడెట్‌లో వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచడం.. భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలాన్నిస్తుంది. హైదరాబాద్ నగరం 'బల్క్ డ్రగ్ క్యాపిటల్', 'వ్యాక్సిన్ క్యాపిటల్'గా పురోగతి సాధించింది. అలాగే ఐటీ ఎగుమతుల్లో లీడర్‌గా నిలిచింది. 2024లో భాగ్యనగరంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా రూ.1.2 లక్షల కోట్ల ఐటీ సేవలు ఎగుమతులు జరిగాయి. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అంతర్జాతీయంగా పరిశోధనలు, ఏఐ- హెల్త్ కేర్, తయారీ రంగంలో ఎంతో వృద్ధి చెందుతూ 'వసుదైవ కుటుంబకం' భావనకు ప్రతిబింబంగా భారత్ నిలుస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భారత్ ఫార్మా రంగంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోని ఫార్మా ఆదాయంలో 35 శాతం, బల్క్ డ్రగ్స్ లో 40 శాతం ఆదాయం భాగ్యనగరం నుంచే వస్తోంది. 800 ఫార్మా, బయోటెక్, మెడిటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. హైదరాబాద్‌లో ఐఐటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ (నైపర్), సీసీఎంబీ, ఐఎస్‌బీ, నల్సార్, డీఆర్‌డీవో వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి టాలెంటెడ్ యువకులు ఆయా రంగాల్లో సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, ఫార్మాసిటీ, మెడికల్ డివైజెస్ పార్కు వంటివి విదేశీ పెట్టుబడు లను ఆకర్షించి, 2047 నాటికి 500 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఎకానమీ సృష్టి దిశగా అడుగులు వేసే అవకాశాలు హైదరాబాద్‌లో మెండుగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ రంగానికి ఊతమిచ్చేం దుకు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'మెడ్‌టెక్ మిత్ర' వంటి వేదికలు.. ఆవిష్కర్తలకు, స్టార్టప్స్, భాగస్వామ్యపక్షాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు దోహదపడుతున్నాయని చెప్పారు. గ్లోబల్ హెల్త్‌కేర్ రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ఇన్నొవేటర్లు, శాస్త్రవేత్తలు భారత్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలి. మనమంతా కలిసి హెల్త్‌కేర్ రంగాన్ని మరింతగా తీర్చిదిద్దుదామని కిషన్‌రెడ్డి తెలిపారు.

## జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన

(మొదటి పేజీ తరువాయి)

దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషిని పట్టించుకోకుండా, కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరని ఆయన అన్నారు. '1951లో దక్షిణాది రాష్ట్రాల జనాభా వాటా 26.2 శాతం ఉండగా, 2022 నాటికి అది 19.8 శాతానికి పడిపోయింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తర రాష్ట్రాల జనాభా వాటా 39.1 శాతం నుంచి 43.2 శాతానికి పెరిగింది. ఈ పరిస్థితుల్లో జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయిస్తే, ఉత్తరప్రదేశ్ మరియు బిహార్‌లకు కలిపి 222 సీట్లు వస్తాయి, అయితే ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లు మాత్రమే లభిస్తాయి' అని కేటీఆర్ వివరించారు. 'దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, మానవ అభివృద్ధి సూచికలు, జనాభా నియంత్రణ వంటి అన్ని రంగాల్లో ఉత్తర రాష్ట్రాల కంటే గణనీయంగా మెరుగైన పనితీరు కనబరిచాయి. అలాంటి రాష్ట్రాలను శిక్షించి, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించడం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకం' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా కంటే ఆర్థిక సహకారాన్ని ప్రాతిపాదికగా తీసుకోవాలని కేటీఆర్ ప్రతిపాదించారు. 'తెలంగాణ జనాభా దేశ జనాభాలో కేవలం 2.8 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5.2 శాతం కంటే ఎక్కువ సహకారం అందిస్తోంది. ఇదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అపారమైన సహకారం అందిస్తున్నాయి. కాబట్టి నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి' అని కేటీఆర్ సూచించారు.

## సినీ నటుడు పోసాని కృష్ణ మురళి అరెస్టు

**హైదరాబాద్,26(తెలుగు - వెలుగు):**సినిమా నటుడు, రచయిత పోసాని కృష్ణమురళిని పోలీసులు అరెస్టు చేశారు. అన్నమయ్య జిల్లా పోలీసులు హైదరాబాద్‌లో ఆయన్ని అరెస్టు చేశారు. సినిమా నటుడిగా, రచయితగా మంచి గుర్తింపు తెచ్చుకున్న పోసాని రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అనేక వివాదాల్లో చిక్కుకున్నారు. మొదట్లో టిడిపికి సానుభూతిపరుడిగా ఉండే వారు. తర్వాత చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యంలోకి వెళ్లారు. ఆ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం చేసిన తర్వాత సైలెంట్‌గా ఉన్నారు. వైసీపీ స్టార్ట్ చేసిన తర్వాత ఆయన జగన్‌తో ట్రావెల్ చేశారు. 2019 కంటే ముందు నుంచి వైసిపి కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్, చంద్రబాబును టార్గెట్ చేస్తూ విమర్శలు చేశారు. దీంతో ఆయన అనేక కేసుల్లో చిక్కుకున్నారు. వాళ్లను వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకొని మాట్లాడటంతోపాటు బూతులతో రెచ్చిపోయే వాళ్లు. అన్నమయ్య జిల్లాలోని ఓబులవారి పల్లెలో నమోదు అయిన కేసు ఆధారంగా పోలీసులు అరెస్టు చేశారు.పోసాని కృష్ణ మురళిని బుధవారం రాత్రి 8.45 నిమిషాలకు అరెస్టు చేసినట్టు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు కూడా సమాచారం అందించినట్టు వెల్లడిం చారు. కులాల పేరుతో దూషించి ప్రజల్లో వర్గ విభేదాలు సృష్టించినందుకు ఆయన్ని అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. ఆయనపై 196, 353(2),111 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పోసాని అరెస్టు సందర్భంగా నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. అరెస్టు చేసేందుకు హైదరాబాద్‌లోని ఎల్లారెడ్డిగూడలోని న్యూసైన్స్ కాలనీలో ఉన్న ఆయన ఇంటికి పోలీసులు వెళ్లారు. అక్కడ వారితో పోసాని వాగ్వాదానికి దిగారు. రాత్రి వేళలో వచ్చి పోలీసులం అని చెబితే ఎలా నమ్మేది అని అన్నారు. అసలు అనుమతి లేకుండా తన ఇంటికి ఎలా వచ్చారని ప్రశ్నించారు. దీనికి పోలీసులు కూడా ఘాటుగా స్పందించారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎక్కడికైనా వెళ్లొచ్చని అరెస్టు చేయవచ్చని అన్నారు. మీ ఫ్యామిలీ మెంబర్స్‌కు రమ్మని చెప్పండి,మిమ్మల్ని అరెస్టు చేస్తున్నామని పోలీసులు తెగేసి చెప్పారు. లేకుంటే వేరేలా తీసుకెళ్లాల్సి ఉంటుందని చెప్పేశారు. చంద్రబాబు, పవన్, లోకేష్‌ను ఇష్టారీతిన తిట్టడంతో టిడిపి , జనసేన కార్యకర్తలు కేసులు పెట్టారు. వైసిపి అధికారం కోల్పోయిన తర్వాత కూడా వాళ్లను టార్గెట్ చేసుకొని మాట్లాడారు. సన్నిహితుల సలహా మేరకు ఈ మధ్య కాలంలోనే రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. ఇకపై సినిమాలపైనే ఫోకస్ చేస్తానంటూ ప్రకటించారు. గతంలో టిడిపి, జనసేన కార్యకర్తలు పెట్టిన కేసుల్లో ఆయన్ని అరెస్టు చేశారు.



## ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

(మొదటి పేజీ తరువాయి)

నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీ లకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్‌కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది.

## దేశవ్యాప్తంగా వైభవంగా మహాశివరాత్రి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(తెలుగు - వెలుగు):** మహాశివరాత్రి సందర్భంగా పరమ శివుని పూజించి, ఆశీస్సులు పొందేందుకు లక్షలాది మంది భక్తులు 'ఓమ్ నమః శివాయ', 'హర హర మహాదేవ' నినాదాల నడుమ బుధవారం దేశవ్యాప్తంగా ఆలయాలను సందర్శించారు. ఉత్తర ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వేడుకలకు సారథ్యం వహించారు. ఆయన వేద మంత్రాల మధ్య గోరఖ్‌పూర్‌లోని గోరఖ్‌నాథ్ ఆలయంలో 'రుద్రాభిషేకం' నిర్వహించారు. లక్షలాది మంది భక్తులు దేశవ్యాప్తంగా ప్రయాగ్‌రాజ్, వారణాసి, ఇతర నగరాల్లోని ఆలయాలకు చేరుకున్నారని, 'ఆ మత విశ్వాసం భారత సమైక్యతకు ప్రతీక' అని పేర్కొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో 45 రోజుల మహా కుంభమేళా ముగింపునకు వస్తుండగా త్రివేణి సంగమం వద్ద కోటి మందికిపైగా భక్తులు పుణ్య స్నానం ఆచరించారు. వారణాసిలో బుధవారం వేకువ జామున నాగ సాధువులు, అఖాడాలు ఊరేగింపుగా కాశీ విశ్వనాథుని ఆలయానికి చేరుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని దీపాలు, పూలతో అలంకరించారు. సాధువులు త్రిశూలాలు, గదలు, కత్తులు చేతబూని 'జలాభిషేకం' నిర్వహించగా 'హర హర మహాదేవ' నినాదాలు ప్రతిధ్వనించాయి.భక్తుల సౌకర్యార్థం బారికేడ్లు, నీటి సదుపాయాలతో సహా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కాశీ విశ్వనాథ్ ధామ్ సిఇఒ విశ్వ భూషణ్ మిశ్రా తెలియజేశారు. ఆలయంలో అధిక సంఖ్యలో సందర్శకుల రాత్రి నుంచే దైవ దర్శనం చేసుకోసాగారు. యుపి రాజధాని లక్నోలో కూడా అటువంటి దృశ్యాలే కనిపించాయి. శివలింగానికి క్షీరాభిషేకం, జలాభిషేకం చేయడానికి జనం శివాలయాల వెలుపల బారులు తీరారు. అయోధ్యలో మహాశివరాత్రి సందర్భంగా భారీ ఎత్తున భక్తులు వచ్చారు, నగరవ్యాప్తంగా గల ఆలయాల్లో ప్రార్థనలు జరపడానికి వేలాది మంది సమీకృతమయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నగరాన్ని రమణీయంగా అలంకరించారు. సుమారు 15 లక్షల మంది భక్తులు మంగళవారానికే అయోధ్య చేరుకున్నారని, బుధవారం కూడా రద్దీ కొనసాగిందని అధికారులు తెలిపారు. 46 ఏళ్ల తరువాత తిరిగి తెరచిన సంభాల్‌లోని కార్తికేయ మహాదేవ్ ఆలయంలో కూడా ప్రార్థనలు జరిగాయి. మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతూనే ఉంటుందని ఆమె ఆకాంక్షించారు.దేశ రాజధానిలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, విద్యా శాఖ మంత్రి ఆశిష్ సూద్ ఆలయాలను సందర్శించి, ప్రార్థనలు నిర్వహించారు. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, బీహార్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక వంటి రాష్ట్రాల్లో కూడా మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇది ఇలా ఉండగా, ఛత్తీస్‌గఢ్ సుర్గుజా జిల్లాలో ఒక ఎస్‌యువి ఒక ట్రక్కును ఢీకొన్నప్పుడు ఎస్‌యువిలోని ఐదుగురు శివ భక్తులు మరణించగా, మరి ఐదుగురు గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు మైనర్లు కూడా ఉన్నారు. ప్రమాదం అనంతరం డ్రైవర్ ట్రక్కును వదలి పారిపోగా స్థానికులు ట్రక్కుకు నిప్పంటించారు. ఝూర?ండ్‌లోని హజారీబాగ్‌లో మహాశివరాత్రి సందర్భంగా పతాకాలు, ఒకలౌడ్ స్పీకర్ ఏర్పాటు చేయడంపై రెండు వర్గాల మధ్య సంఘర్షణ జరిగినప్పుడు పలువురు గాయపడినట్లు పోలీసులు తెలియజేశారు.



## అనపర్తి రామాలయానికి స్టీలు రథం బహుకరణ

**తెలుగు – వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** నియోజకవర్గ కేంద్రం అనపర్తి పాత ఊర్లోని సత్తి పోతారెడ్డి, తేతలి రామిరెడ్డి రామాలయానికి కర్రి ధర్మారెడ్డి( గోశాల) మంగాయమ్మ దంపతులు, కుమారుడు వీర్రాఘవరెడ్డి మాణిక్యం దంపతులు, జాహ్నవి,రూపిణి గంగ తొలుత వేద పండితులు రెడ్డి సురేష్ శర్మ బ్రహ్మత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్టీలు రథం బహూకరించారు.అనంతరం నూతన రథంలో ఉత్సవ మూర్తులను కొలువు తీర్చి పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ప్రతి శనివారం వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలు ఈ రథంలో కొలువు తీర్చి గ్రామోత్సవం నిర్వహించడానికి మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆలయ కమిటీ అందజేశారు. నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి( నరసన్నపేట) లక్ష్మీకాంతం దంపతులు, పావని దొరబాబు దంపతులు, సత్తి పోతా రెడ్డి, చిర్ల వీర్రాఘవరెడ్డి ద్వారంపూడి సత్తిరెడ్డి (నల్లబ్బు ),చింత వెంకట రామారెడ్డి,మేడపాటి చెల్లా రెడ్డి, రెడ్డి సతీష్, నల్లమిల్లి ఆదిరెడ్డి,వేదాంతం భాస్కర ఆచార్యులు, కృష్ణ తేజ కూరగాయల వెంకన్న పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించు కుని బుధవార శంభో శంకర హర హర మహాదేవ అంటూ భక్తుల శివనామ స్మరణతో జిల్లాలోని శివాలయాలన్నీ మార్మోగాయి. మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని శివాలయాలు ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజామునుండే భక్తులు శివాలయాలకు చేరుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొన్ని చోట్ల భక్తులే స్వయంగా స్వామివారికి జలాభిషేకం నిర్వహించారు. శివాలయాల్లో భక్తులు క్యూలో నిలబడి అత్యంత భక్తిశ్రద్ధలతో శివుని దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

## పాత శివాలయం శివ భక్త మార్కండేయ దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ రోజా దేవి....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహాశివరాత్రి సందర్భంగా కూకట్పల్లి గ్రామం పాత శివాలయం మరియు దీనబంధు కాలనీలోని శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలే కమిటీ నిర్వాహకులు, కార్పొరేటర్ రోజా దేవితో పాటు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావును ఘనంగా సన్మానించారు.

## సదాశివ పేట్ బైపాస్ రోడ్డు వద్ద ఘోర ప్రమాదం

- మహిళ అక్కడికక్కడే మృతి
- వ్యక్తి స్వల్ప గాయాలు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా సదాశివ పేట్ జాతీయ రహదారి బైపాస్ వద్ద ఘోర ప్రమాదం జరిగింది.బీదర్ నుండి హైదరాబాద్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో సదాశివపేట బైపాస్ బ్రిడ్జి పై నుండి TG 08 F 2825 నంబర్ గల ద్విచక్ర వాహనం వెనుక చక్రంలో చీర కొంగు చిక్కుకొని ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది, బైక్ నడుపుతున్న వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సాయి కుమార్ అనే సామాజిక కార్యకర్త అటు గా వెళ్తున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. వెం టనే తను అంబులెన్స్, పోలీసులకు సమాచారం అందిం చారు. సంఘట స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు

## పేరాబత్తులకు ఓటెయ్యాలని కోరిన ఎమ్మెల్యే



**తెలుగు – వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** గత ఐదేళ్లలో విధ్వంసమైన ఏపీని అభివృద్ధి పథంలో నడిపించడానికి, కోలుకోవడానికి,పూర్వపు స్థితికి తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ రేపు (గురువారం) జరగనున్న ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కూటమి తరపున పోటీ చేస్తున్న టిడిపి నేత పేరాబత్తుల రాజశేఖరం కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల గ్రాడ్యుయేట్ ఓటర్లు పేరాబత్తులకు ఓటేసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి 164 సీట్లు ఇచ్చిన విధంగానే శాసనమండలి ఎన్నికల్లో కూడా కూటమికి మెజార్టీ వచ్చేట్లు పట్టభద్రులు వరుస సంఖ్య ఒకటిలో ఉన్న రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పట్టభద్రుల ఓటర్లను కోరారు.

## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పిఎసి చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బుధవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు పురంధర్ రెడ్డి పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీని కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ ని కలిసి శివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ వారితోపాటు శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, చంద్రకాంత్, జె పురేందర్ రెడ్డి తదితరులు పాల్గొని పూజా కార్యక్రమంలో భాగంగా వివిధ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనబంధు కాలనీ వెంకటేశ్వర్ నగర్ ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండ తదితర ప్రాంతాలలో దేవాలయంలో సందర్శించి మహాశివరాత్రి సందర్భముగా శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఎమ్మెల్యే గాంధీ నిర్వహించారు.

## బాలానగర్ డివిజన్లో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహాశివరాత్రి సందర్భంగా బాలానగర్ డివిజన్ సాయి నగర్ లో శ్రీ బ్రహ్మారాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామీ వారి దేవస్థానంలో మరియు ఫతెనగర్ పాత శివాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య లు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, శ్రీనివాస్ గౌడ్ ,కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్ బాబు, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా సభ్యులు జిల్లా శివ కుమార్,చింటు ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూకట్పల్లి శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వడ్డేపల్లి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లీ బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవి ఆలయంలో శ్రీ పుల్లూరు నారాయణ దాసు దివ్య అశిస్సులతో నిర్వహిస్తున్న మహా శివరాత్రి మహెూత్సవంలో భాగంగా బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శివరాత్రి పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లిని ఘనంగా సన్మానించగా ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్వరరావుకి వేద ఆశీర్వచనములతో ఆశీర్వదించగా ఆలయాభివృద్ధిలో వారి సహకారం కచ్చితంగా ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.



## కూకట్ పల్లి నియోజకవర్గంలో శివరాత్రి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహా శివరాత్రి పండుగ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి, మూసాపేట్, భరత్ నగర్, ఐడియల్ చెరువు రోడ్ లోని పాప గుడి, హౌసింగ్ బోర్డ్ రోడ్ నె%శీ. 3 ఱ% 6 లో గల పలు శివాలయాలను కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. శివలింగానికి పాలు, తేనె మరియు నీరు వంటి పవిత్రమైన నైవేద్యాలతో రుద్ర అభిషేకం చేసారు.ఈ విధంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈరోజు భక్తులు కఠినమైన ఉపవాసాన్ని పాటించి , పండ్లు, పాలు మరియు నీరు మాత్రమే తీసుకొని "ఓం నమః శివాయ" వంటి మంత్రాలను పఠిస్తు రాత్రంతా మేల్కొని జాగరణ తో భజనలలో పాల్గొంటారని ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని మహాదేవునికి ప్రార్థించానని తెలిపారు .ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తూము వేణు, పి. నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సబ్సిడీ భాస్కర్, తూము కొండల్, ఎండీ నయీమ్, మైసయ్య,వెంకటేష్ యాదవ్, అశోక్, మేకల రమేష్, శివ చౌదరి, రమణ, శ్రీహరి పటేల్, శశిపాల్ సింగ్, నరేష్ , మైసయ్య యాదవ్, సంధ్య ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పరమశివుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలి: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆదిదేవుడు పరమశివుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాల నీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కూకట్ పల్లీ దినబంధు కాలనీ లోని శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయం లో నిర్వహించిన ప్రత్యేక శివరాత్రి పూజల్లో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కార్యకర్తలతో కలిసి పాల్గొని భక్త మార్కండేయ స్వామివారికి అభిషేకం నిర్వహించి స్వామి వారి దివ్య దర్శనం గావించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. స్వచ్ఛమైన హృదయంతో మహాశివుని పూజించండి ఆయన మనకున్నటువంటి కష్టాలను తొలగించి శాంతిని అనుగ్రహించి, అంతులేని ఆనందాన్ని కలిగిస్తాడని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బోడా అశోక్, బిజెపి సీనియర్ నాయకులు నామాల శ్రీనివాస్, దానబోయిన నర్సింగ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు...

- చలివేంద్రంను ప్రారంభించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్ర నగర్ లో సత్యవేద ఫౌండేషన్ వారి ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బుధవారం ప్రారంభించారు. అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు అందచేశారు.ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మహా శివరాత్రి పర్వదినంన చలివేంద్రం ను ఏర్పాటు చేయడం చాలా అభినదించదగ్గ విషయం అని, చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని, బాటసారులు వాహనదారుల దాహాన్ని తీరుస్తాయని,ప్రజలందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం మంచికార్యక్రమం అని వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం గొప్ప విషయం అని ఈసందర్భంగా చలి వేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను సత్యవేద ఫౌండేషన్ వారిని ప్రత్యేకంగా పిఎసి చైర్మన్ గాంధీ అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు, పురెందర్ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, కాశినాథ్ యాదవ్,మరియు సత్యవేద ఫౌండేషన్ మేనేజర్ విజయకుమార్,శేరిలింగంపల్లి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎడ్వర్డ్ రౌస్ , పాస్టర్లు మాణిక్యం, కొమ్ము సాగర్, ఆర్ పి దాసు, వినయ్, జాన్,జార్జ్, రమేష్, రవి జెకరియా , భరద్వాజ్, రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్లో శుభకార్యాలు జరుపుకోవడానికి టెంట్ సామాగ్రిని కోరిన కమిటీ సభ్యులు...







● **ఉదార భావంతో వడ్డేపల్లి నర్సింగరావు ట్రస్టు పేరున సామాగ్రిని అందజేసిన రాజేశ్వరరావు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సందర్భానుసారంగా శుభకార్యం చేసి ఓ నలుగురికి భోజనం పెట్టి మన సంతోషాన్ని గాని, బాధను గాని, ఇతరులతో పంచుకోవాలని అనుకుంటాం కానీ ఈరోజుల్లో పెద మధ్య తరగతి ప్రజలు ఒక చిన్నపాటి ఫంక్షన్ చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న విషయం అని వెనుకడుగు వేస్తారు. ఫంక్షన్ చిన్నపాటిదైనా పెద్దదైన దానిని జరుపుకోవడానికి ఒక హాల్, కొంత టెంట్ హౌస్ సామాగ్రి కావాల్సి ఉంటుంది. వాటిని సమకూర్చుకోవడానికి పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఉజ్జయిని మహంకాళి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు వారి కమ్యూనిటీ హాల్లో కార్యాలు జరుపుకోవడానికి కావలసినటువంటి టెంట్ హౌస్ సామాగ్రిని ఏర్పాటు చేసుకోవడానికి సహకరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని కోరారు. దీంతో వడ్డేపల్లి రాజేశ్వరరావు ఉదరభావంతో ముందుకు వచ్చి వారి కోరిక మేరకు సేవా భావం కలిగినటువంటి దివంగత నేత స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకు సహకరించి, వారికి కావలసినటువంటి టెంట్ హౌస్ సామాగ్రిని సమకూర్చారు. బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా టెంట్ హౌస్ సామాగ్రిని ఉపయోగించుకోవడానికి ఫంక్షన్ హాల్ లో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రారంభించారు. అనంతరం కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. పేద మధ్యతరగతి ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ టెంట్ హౌస్ సామాగ్రిని సౌకర్యవంతంగా ఉపయోగించుకోవాలని ఎవరు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిందిగా కమిటీ సభ్యులను వడ్డేపల్లి రాజేశ్వరరావు కోరారు.

## ఏడాదికోసారి శివరాత్రికే దర్శనమిచ్చే మహాదేవుడు





**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు ప్రాచీనమైన కేదారేశ్వర స్వామి ఆలయంలో ఉన్న మహా దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏడాదికి ఒక్కసారి మాత్రమే దర్శనం లభించే మహాదేవుడు ఆలయం ఏడాదిలో శివరాత్రి రోజునే తెరవడం ఆనవాయితీ.దీంతో భక్తులు శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని బుధవారం పెద్ద ఎత్తున విచ్చేసి బారులు తీరి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు,అభిషేకాలు నిర్వహించారు.తూర్పు చాళుక్యుల కాలంలో బిక్కవోలు గోలింగేశ్వర స్వామి ఆలయానికి నలుదిక్కుల నాలుగు శివాలయాలు నిర్మించారు. వాటిలో ఒక దేవాలయమే కేదారేశ్వరుడు ఆలయం. అప్పుడు జరిగిన యుద్ధాల్లో ఈ ఆలయంలోని శివలింగం ధ్వంసం కావడంతో ఆలయం మూత పడింది. ప్రస్తుతం ఆలయం పురావస్తు శాఖ అధీనంలో ఉంది. భక్తుల కోరిక మేరకు ఈ ఆలయాన్ని సంవత్సరానికి ఒక రోజు మాత్రమే తిరిగి తెరుస్తున్నారు. అది కూడా శివరాత్రి పర్వదినాన్నే తెరిచి భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించడం ఇక్కడ ప్రత్యేకత.

## సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోని నంది కందిలో వైభవ్వేత్తంగా మహాశివరాత్రి ఉత్సవాలు

● **శివాలయాలలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు**

● **భక్తులకు ఉచిత పండ్ల పంపిణీ**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పురాతన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మరియు పట్టణంలోని ఈశ్వర మార్కండేయ మందిరం. రామలింగేశ్వరమందిరం. శంభు లింగేశ్వర మందిరం. భ్రమరాంబ సమేత మల్లికార్జున ఆలయం. చెన్న బసవేశ్వర. ఎడ్ల బజార్ బసవేశ్వర మందిరం. శ్రీ సంగమేశ్వర మందిరం ఆలయ కమిటీ భక్త బృందం ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లింగానికి రుద్రాభిషేకం బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంది కంది లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు రాచర్ల విజయభాస్కర్ రెడ్డి, రఘువీరా రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ప్రవీణ్ గౌడ్, శివరాం, ఈశ్వరప్ప, సతీష్, వీరన్న, సాయిరాం ఆధ్వర్యంలో ఉచిత పండ్ల పంపిణీ చేయడం జరిగింది.వీరు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు ఉచిత పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, శ్రీరామలింగేశ్వర స్వామివారి దయవల్ల ప్రతి సంవత్సరం ఉచిత పండ్ల కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.



## పది సంవత్సరాలుగా దిగ్విజంగా కొనసాగుతున్న ఉచిత పండ్ల పంపిణీ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని స్థానిక ఈశ్వర మార్కండేయ మందిరంలో సదాశివపేట పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పిల్లోడి జయమ్మ, మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు గత 10 సంవత్సరాలుగా దిగ్విజయంగా కొనసాగుతున్న ఉచిత పండ్ల పంపిణీ కార్యక్రమం కొనసాగిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మరియు మాజీ వైస్ చైర్మన్ గార్లు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని దేవదేవుడైన ఆ పరమశివుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు, ఆత్మీయులు, రాణా ప్రతాప్ యూత్ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శివరాత్రి పర్వదినాన కొప్పల్ శ్రీ ఉమా సంగమేశ్వర ఆలయంలో నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే దంపతులు స్వామివారికి పూజలు





**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 26:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో ని కొప్పల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి , దంపతులు అనుపమ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి అభిషేకం పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే రహదారి మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పేట మండల కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసుధన్, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, రాజేందర్ గౌడ్, నారా గాడ్, దేవేందర్ ,సుభాష్ గౌడ్, దాచ సంగమేశ్వర్,రాజు పటేల్, బాప్ సెట్, శంకరయ్య ,మాజీ సర్పంచ్ అనంతరం ,మాజీ వైస్ ఎంపీపీ రాజు, చందర్ పెర్మల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సాయి రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పెదపూడి మండలం గొల్లల మామిడాడ శివారు లక్ష్మీ నరసాపురం (పాటిమీద)గల శ్రీ మాణిక్యాంబ భీమేశ్వర స్వామిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు.రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, పప్పు అమ్మి రెడ్డి,ఉప సర్పంచ్ తాతా రెడ్డి,మేడపాటి బుల్లి రెడ్డి, నల్లమిల్లి భీమేశ్వర రెడ్డి,మేడపాటి రాంబాబు తదితరులు ఉన్నారు.



## పలు శివాలయలలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలలో పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహాశివరాత్రి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని వసంతనగర్ విశ్వనాథ స్వామి ఆలయం, మూసాపేట్ లోని పాపనాశేశ్వర ఆలయం, ఫతేనగర్ లోని శ్రీ శివాలయం దేవస్థానం కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.ఈ శివరాత్రి పర్వదిన పూజలలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, భోగాది వెంకటేశ్వరరావు , కలిగినిడి ప్రసాద్ , వీరు , భరత్ గౌడ్ , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రికి భక్తులకు అన్నదానం చేయడం గొప్ప వరం

### - పాలకుర్తిలో మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొర్రూర్ ప్రతినిధి:** పాలకుర్తిలో బుధవారంమహాశివరాత్రి సందర్భంగా పాలకుర్తి నియోజక వర్గం ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మహా అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల, పట్టణా ల ప్రజలకు అన్నం మరియు ఇతర ఆహార పదార్థాలు ఉచితం గా అందించారు.ఈ కార్యక్రమాన్ని ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వారు ఈ కార్యక్ర మంలో పాల్గొని భక్తుల మధ్య సేవా కార్యక్రమాలు నిర్వహిం చడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మనం అందరికి అన్నదానం చేయడం ఒక గొప్ప సంప్రదాయం భక్తులకు ఆహారం అందించడం వారి కష్టాలను తీర్చడం మన బాధ్యత అన్నారు. ద్వారా ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు తేవాలని మనం ఇక్కడకు వచ్చాం. శివరాత్రి రోజు ఒక పుణ్యకార్యంగా, అందరూ భక్తిశ్రద్ధలతో ఉండాలని ప్రజలు ప్రతి ఒక్కరికీ సహాయం చేయాలని కోరుకుంటున్నాం అని చెప్పారు.

## చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి

**గణపురం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్ల దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గుడికి వచ్చే భక్తుల దాహాన్ని తీర్చడానికి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి గణపురం ఎస్సై రేఖ అశోక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కోటగుళ్ల ఆలయ నిర్వాకులు నాగపురి శ్రీనివాస్ ఫౌండేషన్ రేగొండ మండల ఇంచార్జ్ ఆకుల ప్రతాప్ మహేష్ సామర్ల నాగరాజు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పటిష్ట బందోబస్త్ మధ్య పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సల తరలింపు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల,ఫిబ్రవరి 26:** పట్టభద్రుల మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్%ు% రిసెప్షన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ శ్రీ సత్య ప్రసాద్ కలిసి ఎస్పీ సందర్శించారు. ఈ యొక్క డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా " శ్రీపాద రావు " గారి జ్ఞాపకర్తం భక్తులకు మజ్జిగా ప్యాకెట్ల పంపిణి

**కాళేశ్వరం, ఫిబ్రవరి 26:** లేతకారి రమ్య రాజబాబు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్సి సెల్ ఆధ్వర్యంలో కాళేశ్వర ముక్తీశ్వరా స్వామి వారి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలలో భాగంగా కాళేశ్వరం లో మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్సి సెల్ లేతకారి రమ్య రాజబాబు దంపతులు భక్తులు ఎండలకు ఇబ్బంది పడ్తున్నారని ఎండ తీవ్రతను గమనించి భక్తుల దాహనీ తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు గారి జ్ఞాపకార్థం (300) మజ్జిగ ప్యాకెట్స్ పంపిణి చేసి భక్తుల దాహని తీర్చడం జరిగింది ఈ కార్యక్రమములో మండల ప్రధాన కార్యదర్శి లు మాడుగుల పవన్ శర్మ, చేకూర్తి శంకరయ్య,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు షేక్ తజ్ బాబా, యువజన నాయకులు సమీర్ పాల్గొన్నారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 27 ఫిబ్రవరి 2025



# ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభమైన గాయిత్రి పర్టిలిటి సెంటర్ టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 26(తెలుగు - వెలుగు):** స్థానిక అభ్యాస్ జూనియర్ కళాశాల ప్రక్కన, మెడినోవా హాస్పిటల్ దగ్గర వీర గాయిత్రి హాస్పిటల్ ప్రాంగణం నందు గాయిత్రి పర్టిలిటి సెంటర్ టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్ ను బుధవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరులో టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ను ప్రొద్దుటూరు ప్రజలకు అందుబాటులోకి తెచ్చి, ఈ సేవ అవసరమైన పట్టణ వాసులు నగరాలకు వెళ్లే అవసరం లేకుండా చేసే ఆలోచన అభినందనీయమని తెలిపారు.

# శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 26(తెలుగు - వెలుగు):** గత వైఎస్ఆర్పిపి ప్రభుత్వంలో మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సొంత నిధులతో మండలంలోని నంగునూరు పల్లె గ్రామ శివాలయం నందు నూతన కళ్యాణ మండపం నిర్మించిన నేపథ్యంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినాన రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తన సొంత నిధులతో శివాలయము నందు నిర్మాణం జరిపినటువంటి నూతన కళ్యాణ మండపం నందు నేడు ఆ శివపార్వతుల మొదటి కల్యాణోత్సవం నిర్వహించే సందర్భంగా స్థానిక నంగునూరు పల్లె గ్రామ వైయస్ఆర్సీపీ నాయకుల ఆహ్వానం మేరకు నేడు శివపార్వతుల కళ్యాణోత్సవ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు పల్లె గ్రామ వైఎస్ఆర్పిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాశీ విశ్వేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 26(తెలుగు - వెలుగు):** ఆది దేవునిగా పేరు గాంచిన శివ దేవుని పర్వదినం మహాశివరాత్రి సందర్భంగా బుధవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని అవధూత దత్త పీఠం వారి సత్యనారాయణ స్వామి వారి ఆలయం లోని ఉపాలయంలో వున్న కాశీ విశ్వేశ్వర స్వామి వారికి, చాముండేశ్వరి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ప్రాతఃకాలం నుండే స్వామి, అమ్మవార్ల మూలవిరాట్టులకు ప్రత్యేక గో క్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, పూజలు, హెూమాలు, మహా మంగళ హారతి, మహా నివేదనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# పొలతల మల్లేశ్వరుని కళ్యాణానికి - ముత్యాల తాళంబ్రాలు పట్టువస్త్రాలు సమరపించిన ఎమ్మెల్యే చైతన్య రెడ్డి

**కడప ఫిబ్రవరి 26(తెలుగు - వెలుగు):** పెండ్లి మరి మండలం గంగనపల్లె పంచాయతీలోని పొలతల మల్లేశ్వరుని కళ్యాణం కన్నుల పండుగగా మారు మొగిన శివ పార్వతుల నామస్మరణంతో పొలతల మల్లేశ్వరుని పుణ్యక్షేత్రం శివ పార్వతుల కళ్యాణం నకు పట్టు వస్త్రాలు - ముత్యాల తాళంబ్రాలుపుత్తా కుటుంభ సమేతంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం టీడీపీ ఇంచార్జ్ పుత్తా నరసింహా రెడ్డి సతీమని పుత్తా సరళమ్మ,కమలాపురం శాసన సభ్యులు పుత్తా చైతన్య రెడ్డి సమర్పించారు. అనంతరం స్వాములవారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని పొలతల మల్లేశ్వర స్వామి ఆశీస్సుల కోసం అనంతపురం కర్ణాటక కడప జిల్లాల వ్యాప్తంగా ఇంకా అనేక ప్రాంతాల నుంచి వచ్చిన వారందరికీ స్వామి వారి ఆశీస్సులు దీవెనలు ఉండాలని కోరారు. భక్తులు జాగ్రత్తగా ఇంటికి వెళ్లాలని కోరారు. ఈ శివరాత్రి కి ప్రత్యేకంగా ఎప్పటినుంచో పాడైపోయిన రోడ్డును గుంతలు లేని రోడ్డుగా చేయించి, అలాగే ఎప్పటినుంచో కరెంటు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారాని కరెంటు సరఫరా చేసినందుకు జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కృష్ణా నాయక్, టీడీపీ నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా మహా శివరాత్రి పర్వదినం

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 26(తెలుగు - వెలుగు):** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినం ఆలయ ఈవో కె రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామి రెడ్డి మరియు ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఆలయంలో తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు, రుద్రహెూమం, బ్రహ్మశ్రీ విద్వాన్ సొట్ట సాంబమూర్తి వ్యాఖ్యానంతో కూడి శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం, రాత్రి 7 గంటలకు శ్రీ గణేష్ కోలాట బృందం వైఎంఆర్ కాలనీ సరస్వతీ విద్యా మందిరం వారిచే కోలాటం, శివపార్వతులకు ప్రొద్దుటూరు తిరువీధులలో గ్రామోత్సవం, 8



గంటలకు కొవ్వూరు రమేష్ రెడ్డి, ధర్మపత్ని జయమ్మ వారిచే భక్తులకు అల్పాహారం, తిరుపతి వాస్తవ్యులు మధు మధుర గాయని ఆల్ ఇండియా రేడియో టీవీ కథకురాలు ఎమ్ పూర్ణ భాగవతారనిచే గొప్ప హరికథ గానం, 10 గంటలకు లింగోద్భవ కాలమునందు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము మరియు లక్ష బిల్వార్చన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించి తరించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి, అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే..**

కాగా అగస్త్యేశ్వరాలయంలో ఉభయదారులు మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన గంగా గౌరీ సమేత అగస్త్యేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పండితులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# మాఘపూర్ణిమ - మహామాఘి కార్యక్రమం

**తొండూరు ఫిబ్రవరి 26(తెలుగు - వెలుగు):** మండల పరిధిలోని శివాలయాలలో మాఘమాసం స్నానాలకు ప్రసిద్ధి అని చెప్పు కొంటున్నాం నిజానికి మకర సంక్రమణం జరిగినది మొదలు కుంభసంక్రమణం జరిగేవరకు మధ్య ఉండే మధ్యకాలమే "మాఘమాసం". పవిత్రస్నానాలు పౌష్య శుక్ల పూర్ణిమతో మొదలై మాఘశుక్ల పూర్ణిమతో ముగుస్తాయి. చాంద్రమానం అనుసరించేవారికి ఈ మాఘమాసం పౌష్య బహుళ అమావాస్యతో ప్రారంభమై మాఘ బహుళ అమావాస్యతో ముగుస్తుంది. ఈ మాఘమాసం మొత్తం పవిత్రస్నానాలు చేయడం విశేష పూర్వప్రదం. కానీ , ఈ యాంత్రిక జీవితంలో అది సాధ్యం కానీ పని తెలిసే .కనీసం "మాఘపూర్ణిమ" నాడైనా నదీస్నానం గానీ , సముద్రస్నానం గానీ చేస్తే మాఘమాసం మొత్తం పవిత్రస్నానాలు చేసిన ఫలితం వస్తుందని



పెద్దలంటారు. ఎందుకంటే మాఘపూర్ణిమను "మహామాఘి" అని అంటారు. సంవత్సరంలో వచ్చే 12 పూర్ణిమలలోనూ "మాఘ పూర్ణిమ" అత్యంత విశేషమైనది. ఈ "మహామాఘి" శివ , కేశవులిద్దరికీ ప్రీతికరమైనది. అందుకే ఈ మాఘ పూర్ణిమ నాడు తప్పకుండా సముద్రస్నానం చేసితీరాలి. శివ , కేశవులిద్దరినీ ఆరాధించి తరించాలని పూజారులు తెలియజేశారు. అందుకే మాఘ మాసం రోజు పవిత్రమైన శివ క్షేత్రం లో బుధవారం ఘనంగా పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఆలయంలో తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు, రుద్రహెూమం, స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము మరియు లక్ష బిల్వార్చన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించి తరించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పండితులు తీర్థ ప్రసాదాలు అందించారు.

# మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి

**● జిల్లా సుభిక్షంగా ఉండి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వామివారికి ప్రత్యేక పూజలు**

**● రాయచోటి నియోజకవర్గంలో త్రాగు, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

**● రాష్ట్రంలో రాయచోటి నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయడం జరుగుతుంది**

**● రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





**రాయచోటి ఫిబ్రవరి 26(తెలుగు - వెలుగు):** మహాశివరాత్రి సందర్భంగా రాయచోటి పట్టణంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారికి బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి గారు పట్టు వస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం, వేదమంత్రోచ్చారణలతో మంత్రివర్యులను స్వామివారి చెంతకు తీసుకెళ్లారు. అనంతరం ఆలయ మండపంలో అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశ్వీరచనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాయచోటి పట్టణంలోని శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వీరభద్ర స్వామి ఉత్సవాలకు కర్ణాటక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో రావడం జరుగుతుందని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో త్రాగు, సాగునీటి సమస్య పరిష్కారానికి త్వరలో శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. నా పైన ఎంత నమ్మకంతో గెలిపించిన రాయచోటి నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకు నేందుకు రాయచోటి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గారు, మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రజలందరూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. బోయే రోజులలో రాష్ట్రం సుభిక్షంగా ఉండి అన్నమయ్య జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వామి, అమ్మవార్లను వేడుకున్నానన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు.

# లక్కిరెడ్డిపల్లి గంగమ్మ జాతరకు భారీ బందోబస్తు డిఎస్పి కృష్ణమోహన్

**రాయచోటి ఫిబ్రవరి 26(తెలుగు - వెలుగు):** రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గంగమ్మ తల్లి జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు రాయచోటి డియస్పి కృష్ణ మొహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో బుధవారం మాట్లాడుతూ గంగమ్మ జాతరలో బందోబస్తుకు పోలీసు లు 300 మంది సిబ్బంది, 24 మంది ఎస్సైలు, ఏడు మంది సీఐలు ఈ జాతరలో బందోబస్తులో పాల్గొంటారని, క్యూలైన్, సాంస్కృతిక కార్యక్రమాలు, పార్కింగ్ లకు బందోబస్తును విభజించామన్నారు. పోలీసులకు భక్తుల సహకారం అవసరమన్నారు. చాందిని బండ్లు 10 అడుగులకు మించకూడదని, చాందిని బండ్లకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. లక్షలాది మంది భక్తులు ఉంటారు కాబట్టి బాణాసంచాలు నిషేధించామన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకోంటామన్నారు. జాతర ఉత్సవాలకు సీసీ కెమెరా నిఘా పేట్టామని, జాతరలో కమాండ్ కంట్రోల్ ను ఏర్పాటు చేశామని, డ్రోన్ కెమెరాలతో సైతం పర్యవేక్షిస్తామని వివరించారు. లక్కిరెడ్డిపల్లె సిఐ కొండారెడ్డి ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



# అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

● రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# శివనామ స్మరణతో మార్మోగిన శివ క్షేత్రాలు



**చెన్నూరు ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని శివాలయాలలో భక్తుల శివనామ స్మరణతో మార్మోగాయి. బుధవారం తెల్లవారుజాము నుండి ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో పండితులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని పుష్పయాగం, దీపాలంకరణ తో పాటు ప్రత్యేక అలంకరణలు గావించారు. చెన్నూరు పెన్నా నది ఒడ్డున గల శ్రీ దాక్షాయని మల్లేశ్వర స్వామి దేవస్థానం, అలాగే ట్రంకు రోడ్డు వద్ద గల నాద నాగేశ్వర ఆలయం మండలంలోని శివాలపల్లె గ్రామంలో వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం రామనపల్లి లో వెలసిన సిద్ధ లింగేశ్వర ఆలయం, ఉప్పర పల్లెలో వెలసిన మల్లికార్జున స్వామి ఆలయంలో కైలాసగిరి కోన లో వెలసిన సిద్ధ లింగేశ్వర ఆలయంలో భక్తులు ఉదయం నుండే స్వామి వారి దర్శనార్థం బారులు తీరారు. ఈ ఆలయాల్లో భక్తుల హర హర మహాదేవ శంభో శంకర వంటి శివనామ స్మరణతో మారుమ్రోగాయి. అన్ని ఆలయాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది. అనంతరం వేద పండితులు శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. మధ్యాహ్నం భక్తుల అన్నదానం నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది .కైలాసగిరి కోనలో బండలాగుడు పోటీలు మండలంలోని కలసగిరి కోనలో వెలసిన శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వతరాన్ని పురస్కరించుకుని ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ఎడ్ల బండ లాగుడు పోటీలకు సంబంధించి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ పోచమ రెడ్డి నరేన్ రామాంజులరెడ్డి ఆదేశాల మేరకు కమలాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు టౌన్ డిసి ఎస్ ఆర్ కు చెందిన ఎడ్లుకు మొదటి బహుమతిగా 30 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాదిరెడ్డి భాగ్యమ్మ, వైఎస్ఆర్ సీపీ నాయకులు గుమ్మల్ల శివారెడ్డి, సౌ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, టి ఎన్ మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి రాకముందే రాయచోటి పట్టణంలో నీటి కష్టాలు

● 10 రోజులుగా నీటి కోసం ఎదురుచూపులు

**రాయచోటి ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో వేసవి కాలం రాకు ముందే నీటి కష్టాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొత్త పేట మొదట వీధి ( సచివాలయం వీధి)లో గత 10 పది రోజులుగా మున్సిపాలిటీ నీళ్లు వదలకుండా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిలకు గురు అవుతున్నారు. పైప్ లైన్ లో గేటు వాల్ పగిలిపోవడంతో నీళ్లు వదలకుండా ఉండా మని వాటర్ సెక్షన్ సిబ్బంది తెలుపుతున్నారు. గేట్ వాల్ పగిలిపోయిందని మున్సిపల్ కార్యాలయం లో ఫిర్యాదు చేశామని వాటర్ సెక్షన్ సిబ్బంది చెబుతున్నారు. గేట్ వాల్ పగిలి అయిందని 10 రోజులు పాటు నీళ్లు ఆ విధులకు రావు అని కావున ప్రజలు జాగ్రత్తగా నీటిని వాడుకోవాలి అని ముందస్తు జాగ్రత్తలు కూడా మున్సిపల్ అధికారులు తెలియ జేయకపోవడం శోచనీయం. రేపు బుధవారం శివరాత్రి పండగ వస్తున్న సందర్భంగా స్నానానికి, బట్టలు , గృహాలను శుభ్రపరచుకోవడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇక్కడ ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి ఫిర్యాదు చేసినా కూడా అధికారులు స్పందించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి నెలలోనే నీటి కోసం ఎన్ని కష్టాలు ఉంటే రాబోయే మార్చి, ఏప్రిల్, మే నెలలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజల ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం నీటి పన్ను, ఇంటి పన్ను, కులాయి పన్ను మాత్రం క్రమం తప్పకుండా రాబడుతున్నారు. ఇప్పటికైనా సంబంధం అధికారులు స్పందించి పైపులైన్ వెంటనే మరమ్మతులు చేపట్టి నీటిని వెంటనే సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# అనంతపురం శ్రీశ్రీశ్రీ గంగమ్మ జాతరలో భక్తులకు అన్ని వసతులు కల్పించాలి

● భక్తులకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

● ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం గట్టి నిగా పెట్టాలి

● రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** అనంతపురం శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చక్కగా చేపట్టాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లె గంగమ్మ జాతర సందర్భంగా గంగమ్మ దేవస్థానం నందు భక్తుల వసతులకు సంబంధించి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2వ తేదీ వరకు లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురంలో జరిగే శ్రీశ్రీశ్రీ గంగమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ముందస్తు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి గంగమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు నీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అవసరమేరకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు సూచించారు. జాతర సందర్భంగా 24 గంటలు విద్యుత్ ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఎక్కువ సంఖ్యలోజాతరకు హాజరవుతారని వారికి వైద్య పరమైన సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రస్తుత వేసవి కాలంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా అన్ని శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి భక్తులకు మెరుగైన రవాణా సౌకర్య కల్పించడం జరిగిందన్నారు. గంగమ్మ తల్లి ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారులకు సూచించారు. అనంతపురం గంగమ్మగుడికి ప్రహరీ గోడ నిర్మించేందుకు, మరియు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసారి జరిగే గంగమ్మ జాతరలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి అనంతపురం శ్రీశ్రీశ్రీ గంగమ్మ జాతరను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర ఆలయంలో గంగా గౌరీ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** పెన్నానది తీరాన రామేశ్వరంలో వున్న శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆలయ ఛైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలక మండలి సభ్యులు, ఈఓ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాత:కాలం నుండే స్వామి వారికి పంచామృతాభిషేకం, ప్రసాద వితరణ, అన్నప్రసాద సేవ, సాయంత్రం దేవస్థానం నందు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం, రాత్రి 8 గంటలకు భక్తులకు అల్పాహారం, రాత్రి 9 గంటల నుంచి రామేశ్వరం పురవీధుల్లో స్వామి వారి గ్రామోత్సవం, తదుపరి రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో మహన్యాస రుద్రాభిషేకం కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పెద్దవరం పాడు గుట్ట మీద వెలసిన శ్రీ గౌరీ సిద్దేశ్వర

● స్వాముల వారిని దర్శించుకున్న

ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు ముక్కా వరలక్ష్మి

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** ఓబులవారిపల్లి మండలం పెద్దవరంపాడు గుట్ట మీద వెలసిన శ్రీ గౌరీ సిద్దేశ్వర స్వాముల వారిని శివరాత్రి పర్వదినాన బుధవారం రైల్వే కోడూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్పు అరవ శ్రీధర్ కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి మరియు కోటమి నాయకులు స్వాముల వారిని దర్శించుకుని ముక్కులు తీర్చుకున్నారు అనంతరం వెనకలూరు చిట్వేలి కోడూరు ప్రాంతాల్లో వెలసిన శ్రీ నీలకంఠేశ్వర స్వాముల వారిని అన్ని శివాలయాలలో పూజలు చేసి శివుని అనుగ్రహం పొందాలని ముక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో సిగమాల గిరీష్ కుమార్ రెడ్డి రాజు కూటమి నాయకులు శశి కుమార్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు





# ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోని ఉండాలి

**కడప రూరల్ ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయమును అమరావతికి తరలించవద్దని కడపలోని ఉండాలని కడప ప్రెస్ క్లబ్ నందు పోస్టర్లను బుధవారం కాంగ్రెస్ పార్టీ వైయస్సార్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎన్ డి విజయ జ్యోతి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ గోస్ పీర్ , సంజయ్ కాంత ,సిరాజుద్దీన్, శీలం గంగయ్య, రఫీఖ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గవి మల్లేశ్వస్వామి వారిని దర్శించుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మహాశివరాత్రి సందర్భంగా బుధవారం చిన్నమండెం మండలంలోని శ్రీ గవి మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభవేశ్వర స్వామి దేవస్థానం నందు అన్నదాన కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం మహాశివరాత్రి సందర్భంగా రాయచోటి మండల పరిధిలోని దిగువఅబ్బవరంలో శ్రీ అభవేశ్వర స్వామి దేవస్థానం నందు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అభమేశ్వర స్వామి ఆలయం నందు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం వైయస్ జగన్‌నీ కలిసిన వైసిపి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రామ్ లక్ష్మణ్ రెడ్డి.

**పులివెందుల ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని పులివెందులలోని పార్టీ కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్ష బాధ్యత అప్పగించినందుకు పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి , వైయస్ అవినాష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక సమస్యలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి అంశాలను మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళగా వారు స్పందిస్తూ త్వరలోనే ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ప్రత్యక్ష ఆందోళనకు కార్యక్రమాలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.





## టిడిపి అభిమాని నాగార్జుననాయుడు ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లిన మంత్రి

**రాయచోటి, ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం రాయచోటి మండల పరిధిలోని దిగువ అప్పవరం, కమ్మపల్లెకు చెందిన టిడిపి అభిమాని నాగార్జుననాయుడు ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శేషాచలం అడవులలో గజరాజుల సంచారం...

**- గుండాల కోన. నీలకంఠేశ్వరులు ప్రాంగణంలో ఏనుగుల అలజడి.. - కోనకు భక్తులను నిరాకరించిన అధికారి యంత్రాంగం**

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** ఓబులవారిపల్లి మండలం గుండాల కోన నీలకంఠేశ్వర స్వాములు వారి ప్రాంగణంలో ఏనుగులు మంద మళ్లీ ఏంకార శబ్దాలతో సంచారం చేయడంతో అటు పోలీస్ అధికారులు ఇటు ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులు కలిసి భక్తులను కానుక వెళ్లకుండా నిరాకరించినట్లు అధికారులు తెలిపారు అంతేకా కుండా ఏనుగులు మంద అడవిలోనే దిష్టి వేసి సంచరిస్తున్నట్లు తెలుస్తుంది అయినా భక్తులు ప్రమాదాల గురి కాకుండా ముందస్తు జాగ్రత్తగా ప్రభుత్వం భక్తులను కోనకు వెళ్లకుండా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ శ్రీధర్ రావు ఆదేశాల మేరకు ఉండా లకోనకు భక్తులను పంపేందుకు నిరాకరించినట్లు తెలిపారు

## శ్రీ అహోబిలేసునికి ఇస్కాన్ టెంపుల్ వద్ద భారీ స్వాగత ఏర్పాట్లు, పూజలు



**అహోబిలం ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవం చివరి రోజు న అహోబిలం ఇస్కాన్ మందిరానికి బుధవారం రాత్రి 11 గంటలకు ఉత్సవ మూర్తులు చేరుకున్నారు. స్వామివారికి ఇస్కాన్ అహోబిలం ఇన్చార్జి చంద్రకేశవదాస్ ప్రభు ఆధ్వర్యంలో లో ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ అహోబిలం ఇంచార్జి చంద్రకేశవ దాస్ మాట్లాడుతూ రుద్రవరం నుండి విచ్చేసిన స్వామివారి పల్లకికి ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశామని తెలిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు, భక్తులకు అన్ని వసతులు కల్పించామని అన్నారు. అలాగే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజన తదితర కార్యక్రమాలను జయప్రదం చేషారని చంద్రకేశవదాస్ ప్రభు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో శివరాత్రి పూజలు

**పత్తికొండ, ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాలు అన్ని శివనామ స్మరణలతో మార్మోగాయి. బుధవారం పత్తికొండ, హొసూరు, ఆర్. మండగిరి గ్రామాల్లో వెలసిన శివలింగాలకు ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు పూజలు నిర్వహించారు. చాలామంది భక్తులు ఉదయం నుండి ఉపవాస దీక్ష చేపట్టారు. ఆలయాల వద్ద సాయంత్రం భక్తులకు పానకం పంచిపెట్టారు. స్థానిక పేరు బజారులోని వీరభద్ర స్వామి ఆలయం వద్ద నందికోళ్ల సేవ నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయంతో పాటు వివిధ ఆలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి.



## పాత రాయచోటి శివాలయంలో శివపార్వతుల కళ్యాణం

**● పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యానిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు**



**రాయచోటి ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** రాయచోటి పట్టణం పాత రాయచోటి శ్రీదాక్షాయణి సమేత శ్రీఅగస్తేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ,ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి స్వామివారికి ప్రసాద్ బాబు చేత ప్రత్యేక పూజలు జరిపించారు,తరువాత శివపార్వతుల కళ్యాణంలో పూజలు చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు,ప్రసాద్ బాబు కి ఘూజమాల వేసి శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఆలయ కమిటీ సభ్యులు విశ్రాంత ఉపాధ్యాయులు భక్తాసార్,మట్టే సుబ్బయ్య, వార్డెన్ బాలాజీ,మంజుస్వామి, మండ్ల నరేష్, మండ్ల మహేష్,రూపేష్,దుర్గ ప్రసాద్ , సుదర్శన్, సాయి, రవి,సహదేవ,వాసు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీదుర్గా గవిమల్లేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలు

**● దర్శన భాగ్యం కోసం పోటెత్తిన భక్తజనం**

**● ఆలయ చైర్మన్ పినుపోలు రాఘవేంద్రప్రసాద్**



**వేంపల్లి ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** వేంపల్లె పట్టణంలోని స్థానిక పాపాగ్ని నది ఒడ్డున జనమేజయుని కాలంలో వెలిసిన శ్రీ దుర్గా గవిమల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని,స్వామివారి దర్శనార్థం భక్తులు పోటెత్తారని ఆలయ చైర్మన్ పినుపోలు రాఘవేంద్రప్రసాద్ తెలిపారు.ఆలయ ప్రధాన అర్చకులు దుర్భాక ప్రసాద్ శర్మ నేతృత్వంలో ఉదయం 3గంటల నుండి స్వామివారికి పంచామృతాభిషేకం,అర్చన, మహామంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. పుష్పాలతో స్వామివారికి విశేష అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుండి క్యూ లైన్లలో వేచి ఉన్నారు. ఆలయాన్ని బంతి పూలమాలలతో సుందరంగా అలంకరించారు.అనంతరం వేంపల్లె పట్టణ పురవీధుల్లో తాళమేలాలతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమ్రోగింది.

## త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో చమర్తి

**● కళ్యాణ మహోత్సవంలో స్వామివారికి ప్రత్యేక పూజలు**

**● ఒంటిమిట్ట కాల గంగమ్మ దేవాలయం నందు భారీగా ఘన స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు**



**అన్నమయ్య బ్యూరో ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** మహాశివరాత్రి పర్వదినాన టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఒంటిమిట్ట మండలంలో పర్యటిస్తూ పలు పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. ముఖ్యంగా సోమశిల బ్యాక్ వాటర్ నందు కుడుమలూరులోని పెన్నా నది ఒడ్డున శ్రీ శ్రీ శ్రీత్రికోటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవమునకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట సమీపంలోని చెరువు వద్ద కాల గంగమ్మ గుడి ప్రాంగణంలో చమర్తి కి దుశ్యాలువా కప్పి భారీ గజమాలతో భారీగా ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ మహా శివ రాత్రి పర్వదినాన ఒంటిమిట్ట మండలం కుడమలూరు పెన్నానది ఒడ్డున వెలసిన శ్రీ శ్రీ శ్రీ త్రీకోటేశ్వర స్వామి ఆలయంలో జరుగు కళ్యానానికి ముఖ్యఅతిథిగా హాజరు కావడం చాలా ఆనందంగా ఉందని, శివరాత్రి పర్వదినాన ఆ శివయ్య ఆశీస్సులతో ప్రతి ఒక్కరి కుటుంబంలో ఆనందంతో పాటు ఐశ్వర్యం కలగాలని ఆయన ఆకాంక్షిం చారు. ఈ శుభ సందర్భముగా ఒంటిమిట్ట కూటమి కుటుంబ సభ్యులు కోలాటాలు, మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా స్వాగతం పలికారుఈ కార్యక్రమములో మండల టిడిపి అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి.మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు. మండల టిడిపి సీనియర్ నాయకులు ఎస్ వి రమణ. రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు. కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి. రాజంపేట టిడిపి అసెంబ్లీ బీసీ సెల్ అధ్యక్షులు ఎంవి రమణ. మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు రమణ. చెన్నయ్య. పత్తి సుబ్బరాయుడు. నరసింహనాయుడు. మల్లేశ్వర యాదవ్. జై సింహ రెడ్డి. గంగిరెడ్డి. కొండారెడ్డి. రమణ. పెన్న పేరులు సర్పంచ్ లక్ష్మీ నరసయ్య. మాజీ సర్పంచ్ నరసింహులు. యు వెంకటసుబ్బయ్య. ఆర్ రమేష్. చంద్రపాల్. మధు .చిన్నారి పెంచలయ్య. సురేష్ కుమార్ రాజు. సతీష్ కుమార్ రాజు. మల్లికార్జున. మల్లేష్ యాదవ్. పిచ్చయ్య యాదవ్. రాజారెడ్డి. రోశయ్య. నాగరాజా గిరీష్ కత్తి ఐవారయ్య చంద్ర శ్రీనివాసులు వెంకటేశు నాగరాజా చంద్రమౌళి నరసింహ నాయుడు కదిరే నాయుడు మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ హరినాథ్ రెడ్డి శివారెడ్డి లక్ష్మీరెడ్డి రాజా సాబ్ బాబయ్య పెంచలయ్య శివ వెంకటసుబ్బయ్య ప్రసాద్ జై కృష్ణ రాజశేఖర్ యాదవ్ మల్లికార్జున సిద్దయ్య చౌడయ్య సుబ్బరామరాజు వెంకటరమణా రాజు మండల టిడిపి ఉపాధ్యక్షులు మౌలాలి ఒంటిమిట్ట మండల రైతు అధ్యక్షులు శ్యామసుబ్బారెడ్డి యానాదయ్య శివకుమార్ రాజు సతీష్ మస్తాన్ వెంకటయ్య ఆంజనేయులు కత్తి చంద్ర ఓబులేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి సీనియర్ లీడర్ రామ సుబ్బారెడ్డి కన్నా సురేష్ బాబు రామాంజి మాజీ సర్పంచ్ శ్రీహరి రవి పులి సుబ్రహ్మణ్యం శరత్ రెడ్డి సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నగేష్ ఐవారయ్య పుల్లయ్య కుడుములూరు టిడిపి కార్యకర్తలు కూటమి కుటుంబ సభ్యులు, అభిమానులు, భక్తులు భారీ ఎత్తున ఈ వేడుకలో పాల్గొన్నారు

## ఇంజనీరింగ్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం




**రాయచోటి 26(తెలుగు – వెలుగు):** రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, జేఎన్టీయూ యూనివర్సిటీ విడుదల చేసిన ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ యూనివర్సిటీ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎస్. సన 92% తో మొదటి ర్యాంకు , కే యోగ దీపిక 90.4% తో రెండవ ర్యాంకు ఎస్. సామియా 89.7% తో మూడవ ర్యాంకు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో యు. తపస్విని 89.5% తో మొదటి ర్యాంకు, పి . లక్ష్మీదేవి 83.8% తో రెండవ ర్యాంకు , బి అంజలి 80% తో మూడవ ర్యాంకు మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి జి . మహేష్ 78% సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు .ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ,ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ఇంజనీరింగ్ కళాశాల యందు అమలుపరుస్తున్న అకాడమిక్ , డిజిటల్ లైబ్రరీ, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్లేస్మెంట్ ట్రైనింగ్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్, వర్క్ షాప్స్ మరియు సెమినార్స్ వంటి అంశాలను ప్రామాణికంగా చేసుకొని యు.జి.సి సంస్థ నుండి నాక్ బి ప్లస్ గ్రేడ్ గుర్తింపు రావడం గర్వకారణం అని వివరిస్తూ యు. జి. సి అటానమస్ ప్రక్రియను వేగవంతం చేశామని తద్వారా ఆధునిక శాస్త్ర, సాంకేతిక అంశాలు విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు.ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ , సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి శుభహాన్ , ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి కరుణాకర్ , మెకానికల్ విభాగాధిపతి శ్రావణ్ మరియు అధ్యాపకులు అభినందించారు.

## నేడే శ్రీ శ్రీ యన్నప్ప తాత స్వామి వారి బ్రహ్మారథోత్సవం



**బొమ్మనహాల్ ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** మండల పరిధిలోని గోవిందవాడ గ్రామంలో,వెలసిన శ్రీ శ్రీ యన్నప్ప తాత స్వామి,ఉత్సవాలు ప్రతి ఏటా శివరాత్రి రోజున నుండి ఘనంగా స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు,గురువారం అమావాస్య రోజున ఉదయం 7:30 నిమిషాల నుంచి 10:30 నిమిషాల వరకు గంగాజలం తెచ్చి స్వామివారి విగ్రహానికి అభిషేకం మరియు విశేష పుష్పాలంకరణ చేసి,మహా మంగళ హారతితో స్వామివారికి అర్పిస్తూ పెద్ద ఎత్తున పూజ కార్యక్రమం చేస్తారు, అదేవిధంగా సాయంత్రం 4:30 నిమిషాల నుండి 5:30 వరకు యన్నప్ప తాత స్వామి వారి బ్రహ్మారథోత్సవ కార్యక్రమం,భారీ జనసంద్రోహం మధ్య,డోలు భజంత్రీలతో రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు,ఆలయ కమిటీ సభ్యులు,మరియు గ్రామ పెద్దలు తెలియజేశారు,రథోత్సవం కార్యక్రమం ముగిసిన తర్వాత రాత్రి 8 గంటల నుండి భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భజన బృందం తెలియజేస్తూ,ఈ యొక్క రథోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న భక్తాదులందరికి భోజన వసతులు త్రాగునీరు సౌకర్యం కల్పించినట్లు, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తెలియజేశారు,

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి

**పులివెందుల ఫిబ్రవరి 26(తెలుగు – వెలుగు):** రెడ్ల సమస్యలను మాజీ సీఎం వైయస్ జగన్ కు వివరించిన ఆర్సిడిఎస్ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పులివెందులలో పులివెందుల పట్టణంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడుయర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి వైయస్సార్ కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత రెడ్డి మరియు రఘునాథ్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వాళ్లు మాజీ సీఎం వైయస్ జగన్ కీ రెడ్డి సమస్యల గురించి వివరంగా తెలపడంతో పాటు రెడ్లపై పెడుతున్న తప్పుడు కేసుల గురించి, రెడ్లు వైఎస్ఆర్ సీపీకి చేస్తున్న సేవలు గురించి, పేదల రెడ్ల స్థితిగతుల గురించి తెలియజేశారు. మరియు త్వరలో భారత మొట్టమొదటి స్వతంత్ర సమరయోధుడు శ్రీ ఉయ్యాల నరసింహారెడ్డి గారి విగ్రహ ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం అలాగే ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కూడా కలిశారు. ఈ సందర్భంగా ఆర్సిడిఎస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈసారి రెడ్లంతా కలిసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకుంటామని, రెడ్ల అందరూ ఐకమత్యంగా సపోర్టు చేస్తాం అని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సురేంద్ర రెడ్డి ఉపాధ్యక్షులు సర్వోత్తమ్ రెడ్డి వైయస్సార్ కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత రెడ్డి మరియు రఘు రెడ్డి పాల్గొనడం



# విమాన ప్రయాణాలు చేసే హైదరాబాదీలకు బోలెడన్ని శుభవార్తలు

**హైదరాబాద్:** హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అంతకంతకూ దూసుకెళుతోంది. దేశంలోనే అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా ఎదుగుతున్న ఎయిర్ పోర్టు.. రానున్న రోజుల్లో పలు విదేశాలకు నేరుగా విమాన సర్వీసుల్ని నడిపేలా పలు విమానయాన సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటోంది. ఇందులో భాగంగా మార్చి నుంచి హాంగ్ కాంగ్ కు హైదరాబాద్ నుంచి నేరుగా వెళ్లేలా విమానసర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.ఇప్పటివరకు హైదరాబాద్ నుంచి హాంకాంగ్ కు వెళ్లాలంటే సింగపూర్.. కౌలాలంపూర్ మీదుగా బ్యాంకాక్ కు చేరుకోవాల్సి ఉండేది. అందుకు భిన్నంగా వచ్చే నెల (మార్చి) నుంచి నేరుగా విమానసర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటివరకు 20 నగరాలకు నేరుగా హైదరాబాద్ ఎయిర్ పోర్టు నుంచి విమాన సర్వీసులు ఉన్నాయి. రానున్న 18నెలల్లో దశల వారీగా మరిన్ని అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ ఏర్పాటు కానున్నట్లు చెబుతున్నారు.హాంకాంగ్ తో పాటు అడిస్ అబాబా,




ఆమ్ స్టర్ డామ్, రియాద్ లకు కొత్తగా విమాన సర్వీసుల్ని ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా ఆయా ఎయిర్ లైన్స్ తో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లుగా హైదరాబాద్ ఎయిర్ పోర్టు అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది జూన్ నుంచి ఇథియోపియన్ ఎయిర్ లైన్స్ అడిస్ అబాబాకు డైరెక్టు ఫ్లైట్లను నడపనున్నారు. సెప్టెంబరులో అమ్ స్టర్ డ్యామ్ కు డైరెక్టు సర్వీసులు అందుబాటులోకి వస్తాయి. రియాద్ కు సైతం నేరుగా వెళ్లే సర్వీసులు ప్రవేశ పెట్టనున్నారు. ఈ డిసెంబరు నుంచి వచ్చే ఏప్రిల్ మధ్యలో మరిన్ని అంతర్జాతీయ నగరాలకు నేరుగా విమానాలు హైదరాబాద్ నుంచి టేకాఫ్ తీసుకోనున్నాయి.గడిచిన కొద్ది నెలల్లో హైదరాబాద్ ఎయిర్ పోర్టు నుంచి భారీగా ప్రయాణాలు నమోదవుతున్నాయి. కరోనాకు ముందు రద్దీని ఎప్పుడో దాటేయటం గమనార్హం. 2019-20 మధ్యలో శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి 32 లక్షల మంది రాకపోకలు సాగించగా.. 2023-24లో ఈ సంఖ్య ఏకంగా 42 లక్షలకు పెరిగింది. ఇప్పుడు మరింత పెరిగినట్లు చెబుతున్నారు. రానున్నకొద్ది నెలల్లో పారిస్.. ఆస్ట్రేలియా.. హోచిమిన్ సిటీ.. హనోయ్.. క్రాబీ.. కఠ్మాండు.. మదీనా నగరాలకు హైదరాబాద్ నుంచి నేరుగా విమానాసర్వీసులు అందుబాటులోకి రానున్నట్లుగా చెబుతున్నారు. దీంతో.. అంతర్జాతీయ విమాన ప్రయాణాలు చేసే వారికి టైం ఆదా అవుతుందనటంలో సందేహం లేదు.


## పోలీసుల ప్రశ్నలు.. ముందే సిద్ధం చేసుకున్న సమాధానాలు..
# రెండో రోజుకు వంశీ కస్టడీ!



**గన్నవరం :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు రెండో రోజు విచారిస్తున్నారు. కిడ్నాప్ కేసులో అరెస్టు అయిన వంశీని మూడు రోజుల పోలీసు కస్టడీకి అప్పగించిన విషయం తెలిసిందే.. విజయవాడ క్రిష్ణలంక పోలీసుస్టేషన్ లో పోలీసులు అతడిని విచారిస్తున్నారు. వంశీతోపాటు మరో ఇద్దరు నిందితులను ముగ్గురు డీసీపీలు వేర్వేరుగా విచారిస్తున్నారు. తొలిరోజు విచారణ సందర్భంగా వంశీని పోలీసులు 30 ప్రశ్నలు వేసినట్లు సమాచారం. అయితే ఎక్కువ ప్రశ్నలకు ఆయన తెలియదు.. గుర్తులేదు.. మరచిపోయాననే రొటీన్ డైలాగే చెప్పినట్లు కథనాలు వస్తున్నాయి. అంతేకాకుండా పోలీసులు ఏ ప్రశ్నలు అడుగుతారో ముందే ఊహించినట్లు సమాధానాలు కూడా సిద్ధం చేసుకున్నారని అంటున్నారు.ప్రధానంగా గన్నవరం టీడీపీ కార్యాలయంపై ఎందుకు దాడి చేయాల్సివచ్చిందనే ప్రశ్నకు వంశీ చెప్పిన సమాధానంతో పోలీసులు విస్తుపోయారంటున్నారు. వంశీని జైలులో పరామర్శించేందుకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ చెప్పిన కారణాన్నే వంశీ పోలీసులకు చెప్పినట్లు చెబుతున్నారు. టీడీపీ నేత పట్టాభి రెచ్చగొట్టినట్లు మాట్లాడటంతోనే తమ పార్టీ శ్రేణులు ఆగ్రహంతో దాడి చేశాయని వంశీ చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది.దీంతో విచారణ సందర్భంగా తాము అడిగే ప్రశ్నలను ముందుగానే వంశీ ప్రిపేర్ అయినట్లు కనిపిస్తోందని పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు వంశీ పోలీసు కస్టడీని రద్దు చేయాల్సిందిగా ఆయన తరపు లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. కస్టడీ విచారణలో ప్రతి నాలుగు గంటలకు ఒకసారి న్యాయవాదులతో మాట్లాడించాల్సివుండగా, పోలీసులు తమకు కనీస సమాచారం ఇవ్వడం లేదని న్యాయవాదులు ఆరోపిస్తున్నారు.మరోవైపు కస్టడీలో ఎక్కువ ప్రశ్నలకు వంశీ దాటవేసినట్లు ప్రచారం జరుగుతోంది. కిడ్నాప్ కేసులో బాధితుడు సత్యవర్ధన్ ఎవరో తనకు తెలియదని, విజయవాడ నుంచి హైదరాబాద్ లోని అతడు తన ఇంటికి వచ్చి వెళ్లిన తర్వాతే సత్యవర్ధన్ అన్న విషయం తెలిసిందని వంశీ చెప్పినట్లు సమాచారం. అదేవిధంగా సత్యవర్ధన్ హైదరాబాద్ వచ్చిన తర్వాత మరునాడు వెళ్లిపోయాడని ఎక్కడికి వెళ్లింది తనకు తెలియదని వంశీ చెప్పారంటున్నారు. సత్యవర్ధన్ ను తాను బెదిరించలేదని, తనకు తానుగా విజయవాడలోని న్యాయాధికారి వద్దకు వచ్చి కేసు వాపసు తీసుకున్నాడని వంశీ తెలిపారంటున్నారు. సత్యవర్ధన్ వెళ్లిన తర్వాత వంశీ హైదరాబాద్ నుంచి తాడేపల్లి ఎందుకు వచ్చారనే ప్రశ్నకు సరైన సమాధానం చెప్పలేదని పోలీసులు చెబుతున్నారు. తాడేపల్లి వచ్చిన విషయం నిజమే కానీ, తాను అక్కడ ఎవరినీ కలవలేదని వంశీ చెప్పారంటున్నారు. ఎవరినీ కలవకుండా తాడేపల్లి ఎందుకు రావాల్సివచ్చిందనే ప్రశ్నకు మౌనం దాల్చినట్లు చెబుతున్నారు.ఇక వంశీ మొబైల్ ఫోన్లపై పోలీసులు ఆరా తీయగా, తాను ఎక్కడ పెట్టానో మరచిపోయినట్లు వంశీ చెప్పాడంటున్నారు. తన వద్ద మొత్తం మూడు ఫోన్లు ఉన్నాయని, కానీ, అవి ఎక్కడున్నాయో తనకు సరిగా గుర్తులేదని చెప్పారంటున్నారు. వంశీ అరెస్టు సందర్భంగా ఆయన ఫోన్ లొకేషన్ హైదరాబాద్ లోని హైహోం భూజా విల్లాస్ నే చూపినట్లు పోలీసులు చెప్పగా, ఆయన మౌనంగా ఉండిపోయారంటున్నారు.వంశీ తెలియదన్నా, మౌనంగా ఉన్నా ఆయా ప్రశ్నలకు ఆధారాలను పోలీసులు చూపడంతో వంశీ షాక్ తిన్నాడని అంటున్నారు. మరోవైపు వంశీతోపాటు అరెస్టు చేసిన మరో ఇద్దరు నిందితులను కూడా పోలీసులు విచారిస్తున్నారు. వారు మాత్రం పోలీసులు అడిగిన ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇస్తున్నారని చెబుతున్నారు. రెండో రోజు విచారణ అనంతరం.. ముగ్గురిని కలిపి ఒకేసారి ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. దీంతో వంశీ కస్టడీపై ఉత్కంఠ నెలకొంది.

# దేశంలోకి భారీగా బంగ్లా అమ్మాయిలు.. ఏపీ పోలీసుల విచారణలో షాకింగ్ నిజాలు !

**కోల్ కతా :/విజయవాడ :** ఏపీ పోలీసులు షాకింగ్ అంశాల్ని.. విస్మయానికి గురి చేసే వాస్తవాలతో పాటు.. ఆందోళనకు గురి చేసే వివరాల్ని తమ విచారణలో భాగంగా గుర్తించారు. సంచలనంగా మారిన ఈ వివరాల్ని దేశ హోం శాఖ సైతం సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం ఉంది. బంగ్లాదేశ్ కు చెందిన అమ్మాయిల్ని కోల్ కతా కేంద్రంగా చేసుకొని ఒక భారీ వ్యభిచార రాకెట్ నడుస్తున్న విషయాన్ని ఏపీ పోలీసులు తాజాగా గుర్తించారు.ఇటీవల జరిపిన ఆకస్మిక తనిఖీల్లో భాగంగా వ్యభిచారం చేస్తూ పట్టుబడ్డ మహిళల్ని విచారించిన వేళ.. వారి వివరాల్ని సేకరించగా అందులో బంగ్లాదేశ్ కు చెందిన వారే ఉండటం.. వారంతా అక్రమంగా దేశ సరిహద్దుల్ని దాటేసి కోల్ కతాకు వచ్చేయటం.. అక్కడి నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళుతూ వ్యభిచారం చేస్తున్న వైనాన్ని గుర్తించారు. గడిచిన రెండేళ్లలో విజయవాడ పోలీసులు బంగ్లాదేశ్.. మయన్మార్ కు చెందిన 40 మంది యువతుల్ని.. పది మంది మైనర్లను వ్యభిచార కూపం నుంచి బయపడేశారు. ప్రస్తుతం సుమారు 50 మందికి పైగా బంగ్లాదేశీయులు.. మయన్మార్ కు చెందిన వారు నగరానికి చేరుకున్నట్లుగా గుర్తించారు.వీరిని వారి దేశాలకు తిరిగి పంపే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మానవ అక్రమ రవాణా ఏ రీతిలో జరుగుతుందన్న అంశంపై ఏపీ పోలీసులు ఫోకస్ చేశారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా పశ్చిమబెంగాల్ కు చేరుకున్న కొందరు.. కొంతకాలానికి తమను తాము లోకల్ గా చెలామణీ చేసుకుంటారు. వీరిలో కొందరు పురుషులు.. మహిళలు కలిసి



ఒక ముఠాగా ఏర్పడి ఈ దారుణాలకు పాల్పడుతున్నారు.బంగ్లాదేశ్ లోని పేద కుటుంబాలకు ఉపాధి.. ఉద్యోగ సౌకర్యాల్ని అందిస్తామని చెబుతూ వారిని ఆకర్షిస్తుంటారు. మైనర్లకు రూ.20 వేలు అడ్వాన్సు.. యువతులకు రూ.35 వేలు అడ్వాన్సుగా వారి కుటుంబ సభ్యులకు ఇస్తారని.. మొదట వారిని కోల్ కతాకు చేర్చి.. ఆ తర్వాత వారికి విలాసవంతమైన జీవితాన్ని అస్వాది ంచొచ్చు అంటూ.. వ్యభిచార ఉచ్చులోకి దించుతున్నట్లుగా గుర్తించారు.భారత్ కు చేరుకున్న తర్వాత బ్యూటీపార్లర్లు.. మసాజ్ సెంటర్లు. వ్యభిచారాల్లోకి.. హోటళ్లలోకి పని చేసేం దుకు తరలిస్తున్నారు. సరిహద్దు గ్రామాలు.. చెరువులు.. ఖాళీ ప్రదేశాలు.. సొరంగ మార్గాల ద్వారా పశ్చిమ బెంగాల్ కు చేరుస్తారు. అక్కడి నుంచి కోల్ కతాకు చేరిన అమ్మాయిలకు నకిలీ ఆధార్.. ఓటరు గుర్తింపు కార్డుల్ని తయారు చేయిస్తారు. అనంతరం వారిని దళారులకు అప్పగిస్తారు.

బంగ్లా.. మయన్మార్ యువతులకు ఢిల్లీ..హైదరాబాద్.. బెంగళూరు.. ముంబయి.. చెన్నై. విశాఖపట్నం తదితర నగరాల్లో మంచి డిమాండ్ ఉంది. కోల్ కతాకు చెందిన దళారులు ఐదారుగురు యువతులు.. మైనరలను ఆయా నగరాలకు తీసుకెళ్లి.. అక్కడి డేటింగ్ యాప్ లు.. స్పా సెంటర్లు.. వ్యభిచార గ్రహాల నిర్వాహకులకు ఆయా మహిళల అందం..ఆకర్షణకు తగ్గట్లు రూ.1-రూ.2 లక్షల వరకు అడ్వాన్సుగా చెల్లించి తమ చీకటి కార్యకలాపాలకు ఉపయోగించుకుంటారని గుర్తించారు.ఖరీదైన దుస్తులు.. రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ.. వారికి విలాసవంతమైన జీవితాల్ని పరిచయం చేయటం.. తరచూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వారిని మార్చటం ద్వారా పోలీసులకు దొరక్కుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లుగా గుర్తించారు. సదరు అమ్మాయిల మీద వచ్చే ఆదాయానికి అనుగుణంగా జీతంగా రూ.20 నుంచిరూ.30 వేల వరకు ఇవ్వటంతో పాటు కమిషన్ కూడా ఇవ్వటం ద్వారా వారు మాట్లాడకుండా ఈ చీకటి కూపంలో ఉండిపోతున్నట్లుగా చెబుతున్నారు. తమ దేశంలో నెలకొన్న పరిస్థితులతో పాటు.. ఉపాధి అవకాశాలు లేకపోవటం.. కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో అసరాగా ఉండేందుకు తామిలా చేస్తున్నట్లుగా పోలీసులకు చెప్పినట్లుగా తెలుస్తోంది. మొత్తంగా చూస్తే.. పశ్చిమబెంగాల్ సరిహద్దులపై కేంద్రం మరింత ఫోకస్ చేయటంతో పాటు మానవ సాగుతున్నాయా? చెప్పక తప్పదు.

# రొటీన్ కు భిన్నంగా మందుబాబులకు బనగానపల్లి కోర్టు శిక్ష

**నంద్యాల జిల్లా /బనగానపల్లి:** ఎవరు చెప్పినా వినరు. ఇంట్లో వారి మాటల్నిఅస్సలు లక్ష్య పెట్టరు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తమ చుట్టూ ఉన్న వారికి తీవ్ర ఇబ్బందుల్ని.. అసౌకర్యాన్ని కలిగించే మందుబాబులు కొందరు ఉంటారు. అలాంటి వారికి తాజాగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బనగానపల్లి కోర్టు వెరైటీ శిక్ష విధించిన వైనం అందరూ మాట్లాడుకునేలా చేస్తోంది.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పోలీసులకు పట్టుబడిన వారిని నంద్యాల జిల్లా బనగానపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట హాజరుపర్చారు. వీరికి రొటీన్ కు భిన్నమైన శిక్ష వేశారు న్యాయమూర్తి షేక్ అబ్దుల్ రెహ్మాన్. ఇంతకూ వారికి వేసిన శిక్ష ఏమిటో తెలుసా? మద్యం సేవిస్తే కలిగే అనర్థాలు.. రోడ్డు మీద ప్రయాణించే వేళ పాటించాల్సిన నిబంధనల్ని



ప్లకార్డుల రూపంలో ప్రదర్శిస్తూ నిలుచోవాలని ఆదేశించారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ పట్టుబడిన 47 మంది చేతికి ప్లకార్డులు ఇచ్చి.. ప్రభుత్వ కార్యాలయాలు.. బహిరంగ ప్రదేశాల్లో నిలబెట్టాలని తీర్పు ఇవ్వటంతో.. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా వారికి ఆ శిక్ష విధించారు.ఇదంతా వారిలో పరివర్తన కోసమేనంటూ న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యల్ని పలువురు ఏకీభవిస్తున్నారు. మద్యాన్ని ఇష్టారాజ్యంగా తాగే వారిలో పరివర్తన ఎంతైనా ఉంది.

# పిఠాపురం వర్మకు ఎమ్మెల్సీ ఛాన్స్ ఇవ్వకపోతే జరిగేది ఇదే.!



**పిఠాపురం:** ప్రస్తుతం ఏపీలో మరో ఎన్నికలు వచ్చాయి. ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు వచ్చే నెల 20న ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈమొత్తం 5 స్థానాలు కూడా ఎమ్మెల్యే కోటా లోనే ఉన్న నేపథ్యంలో వైసీపీ దాదాపు ఈ పోటీ లోనూ ఉండకపోవచ్చన్న చర్చ సాగుతోంది. అయితే.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఇదిలా వుంటే.. 5 స్థానాల్లో ఒకటి ఇప్పటికే జనసేనకు రిజర్వ్ అయింది. ఈ సీటు నుంచి జనసేన పార్టీ నాయకుడు నాగబాబు పోటీ చేయడం ఖాయ ంగా మారింది.గతంలోనే నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు చెప్పిన దరిమిలా.. ఇప్పు డు వచ్చిన ఎమ్మెల్సీలలో ఒకటి జనసేనకు కేటాయించనున్నారు. ఇక, మిగిలిన నాలుగు స్థానాల్లో ఎవరు బరిలో ఉంటారన్నది ఆసక్తిగా మారింది. ఇతరుల మాట ఎలా ఉన్నప్పటికీ.. కీలకమైన ఇద్దరు నాయకులు మాత్రం ఎదురు చూస్తున్నారు. ఒకరు మైలవరం టికెట్‌ను గత ఎన్నికల్లో త్యాగం చేసిన దేవినేని ఉమా మహేశ్వరరావు. మరొకరు.. పిఠాపురం టికెట్‌ను వదులుకున్న వర్మ.ఈ ఇద్దరికీ చంద్రబాబు బలమైన హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే.. రోజులు, వారాలు.. నెలలు గడుస్తున్నా. వీరికి ఇచ్చిన హామీని చంద్రబాబు నెరవేర్చలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా వచ్చిన అవకాశం మేరకు దేవినేనికి ఒక సీటు రిజర్వ్ చేశారన్న చర్చ తెరమీదికి వచ్చింది. ఇక, కీలకమైన వర్మ పరిస్థితి ఏంటనేది మరో ఆసక్తికర అంశం. ఆయన పిఠాపురం నుంచి పోటీకి సిద్ధమైన తర్వాత.. చంద్రబాబు సూచనల మేరకు ఆయన వదులుకున్నారు.అంతేకాదు.. పవన్ కల్యాణ్ విజయానికి కూడా వర్మ కృషి చేశారు. కానీ, ఇప్పుడున్న పరిస్థితిలో ఇప్పటి వరకు వర్మకు అవకాశం దక్కలేదు. దీంతో తాజాగా అయినా.. ఆయనకు అవకాశం చిక్కుతుందా? లేక.. పిఠాపురంలో అధికార ఆధిపత్యం పోరు పెరుగుతుందన్న సూచనల నేపథ్యంలో వెనక్కి తగ్గుతారా? అనేది ఆసక్తిగా మారింది. ఇప్పుడు ఎమ్మెల్సీ సీటు దక్కకపోతే.. మరో ఏడాది పాటు ఎదురు చూడక తప్పదని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# పర్యాటకులకు నెహ్రూ జూపార్క్ షాక్..




**హైదరాబాద్:** హైదరాబాద్ లోని నెహ్రూ జూపార్క్ పర్యాటకలకు భారీ షాక్ ఇవ్వనుంది. జూ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ 13వ గవర్నింగ్ బాడీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు మార్చి 1వ తేదీన నుంచి జూ పార్క్ లో అన్ని రకాల టికెట్ ధరలను పెంచానున్నట్టు ప్రకటించారు.టికెట్ రేట్లు పెంపు..గతంలో పెద్దలకు రూ.70, పిల్లలకు రూ.45గా ఎంట్రీ టికెట్ ఉండేది. మార్చి 1 నుంచి పెద్దలకు రూ.100, పిల్లలకు రూ.50 చొప్పున వసూలు చేయనున్నారు. అలానే ఫోటో కెమెరా అనుమతికి రూ.150, వీడియో కెమెరాకు రూ.2500, కమర్షియల్ మూవీ షూటింగ్ కోసం రూ.10 వేలు ఛార్జి చేయనున్నట్టు స్పష్టం చేశారు. ట్రైన్ రైడ్ 20 నిమిషాలకు పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.40లుగా నిర్ణయించారు.ఇక బ్యాటరీ ఆపరేటెడ్ అయితే పెద్దలకు రూ.120, పిల్లలకు రూ.70 చొప్పున వసూలు చేయనున్నారు. సఫారి పార్కు డ్రైవ్ సీఎన్‌జీ బస్ 20 నిమిషాలకు ఏసీ రూ.150, నాన్ ఏసీ రూ.100 చొప్పున వసూలు చేయనున్నారు. 11 సీట్లు గల న్యూ బ్యాటరీ ఆపరేటెడ్ వెహికల్‌లో 60 నిమిషాలపాటు షికారు చేస్తే రూ.3,000, 14 సీట్ల బీఓవీ ఎక్స్‌క్లూజివ్ వాహనంలో కలియ తిరిగితే రూ.4,000 వసూలు చేస్తారు.అంతే కాకుండా నెహ్రూ జూ పార్క్‌లోని పార్కింగ్ ఫీజు కూడా పెంచారు. సైకిల్‌కు రూ.10, బైక్‌కు రూ.30, ఆటోకు రూ.80, కారు/జీప్ రూ.100 వసూలు చేయనున్నారు. టెంపో, తుఫాన్ వాహనానికి రూ.150, 21 సీట్లు ఉన్న మినీ బస్సుకు రూ.200, 21 సీట్లు పైగా ఉన్న బస్సుకు రూ.300 చొప్పున పార్కింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు.

## హరహర మహాదేవ.. ఆలయాలకు పోటెత్తిన భక్తజనం..
## తెలంగాణాలో మహా శివరాత్రి వేడుకలు ఇలా!

**వేములవాడ :** తెలంగాణ రాష్ట్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖ శైవ క్షేత్రాలు అన్ని శివనామస్మరణతో మారుమ్రోగి పోతున్నాయి. ఇటు తెలంగాణ రాష్ట్రంలోనూ శివరాత్రి వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తజనం ఆలయాలలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు.వేములవాడలో పోటెత్తిన భక్తులురాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో నేడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లక్షలాదిగా భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. దీనికోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం స్వామివారి దర్శనానికి ఐదు గంటల సమయం పడుతుంది. . నిన్న రాత్రి వేములవాడలో కన్నుల పండుగగా మహా శివరాత్రి జాతర ప్రారంభం అయింది. విద్యుత్ దీపాలంకరణలతో ఆలయాన్ని విశేషంగా ముస్తాబు చేశారు.ఈరోజు తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయం వద్ద కిటకిటలాడుతున్నారు.ఇటు హన్మకొండలోని వేయి స్తంభాల దేవాలయంలోనూ ఈరోజు తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరుగు తున్నాయి. లక్షలాదిగా భక్తులు నేడు హనుమకొండలోని వేయి స్తంభాల దేవాల యంలో ఉన్న రుద్రేశ్వర స్వామిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దాదాపు 2 కిలో మీటర్ల మేర స్వామివారిని దర్శించుకోవటం కోసం బారులు తీరారు. వేయి స్తంభాల దేవాలయంలో రుద్రేశ్వ రుడిని దర్శించుకోవటం కోసం దాదాపు 2 గంటల సమయం పడుతుంది. రామప్ప ఆలాయంలో శివరాత్రి వేడుకలుప్రపంచ వారసత్వ సంపదగా వెలుగొందుతున్న ములుగు జిల్లా రామప్ప రామలింగేశ్వర స్వామివారి దేవాలయం లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహిస్తున్నారు.సాయంత్రం రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా మహా శివరాత్రిఇక మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు గూడెం, లక్షెట్టిపేట చెన్నూరు గోదావరి నది తీరాలలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. వేలాల మల్లికార్జున స్వామి ఆలయం బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయం ,కత్తెరసాల మల్లన్న ఆలయాలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. మరోవైపు మహాశివరాత్రి పర్వదినాన కూసుమంచి గణపేశ్వరాలయం, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర ఆలయం పెనుబల్లి మండలం నీలాద్రిశ్వర స్వామి ఆలయం మధురలో ఉన్న మృత్యుంజయశ్వర స్వామి ఆలయం ఇలా ప్రముఖ శివాలయాలు అన్నింటిలోనూ భక్తులు పోటెత్తారు.



# మహాశివరాత్రి వేడుకల్లో అపశృతి... గోదావరిలో ఐదుగురు గల్లంతు



**గోదావరి జిలా:** దేశ వ్యాప్తంగా మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లోనూ తెల్లవారుజాము నుంచే ప్రజలు శైవ క్షేత్రాలకు క్యూ కడుతున్నారు. ప్ర త్యేక పూజలు చేస్తూ శివయ్యని దర్శించుకు ంట ున్నా రు. ఈ క్రమంలోనే శివ నామస్మ రణతో ఆల యాలు అన్నీ మార్మోగుతున్నాయి. అయితే మ హాశివరాత్రి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. స్నానానికి దిగి ఐదుగురు యువకులు గల్లంతు కావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడి వద్ద ఈ విషాద ఘటన జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా నదిలో స్నానానికి వెళ్లారు ఐదుగురు యువకులు. అయితే లోతు ఉన్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో వారంతా మునిగిపోయినట్టుగా భావిస్తున్నారు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు..ప్రారంభించారు.

# రంగంలోకి 'మార్కోస్', నేడు రెస్క్యూ ఆపరేషన్లో కీలకదశ!

**శ్రీశైలం:**శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రమాదం జరిగి నాలుగు రోజులు గడిచిపోయినా, సొరంగంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది జాడ ఇంతవరకు తెలియలేదు. ఈనెల 22వ తేదీన టన్నెల్ ప్రమాదం జరిగిన నాటి నుంచి గత నాలుగు రోజులుగా 8 మంది కార్మికులు లోపలే చిక్కుకునిపోయారు. ప్రస్తుతం కొనసాగుతున్నప్పటికీ ఇప్పటి వరకు వీరి జాడ దొరకలేదు.టన్నెల్ బోరింగ్ మిషన్ వద్ద ప్రతికూల పరిస్థితిటన్నెల్ బోరింగ్ మిషన్ వద్ద పరిస్థితి అర్థం కాకుండా ఉండటంతో దీనిని అంచనా వేయడానికి 34 మందితో కూడిన సైన్యం, ఎన్డీఆర్ఎఫ్ ల ప్రత్యేక బృందం నిన్న సొరంగంలోకి వెళ్ళింది. ప్రస్తుతం అక్కడ తక్షణ సహాయక చర్యలకు పరిస్థితులు అనుకూలంగా లేనట్టు వారు అంచనా వేశారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ను కదిలిస్తే టన్నెల్ కూలిపోయే ప్రమాదం ఉందని వారు చెప్పినట్టుగా తెలుస్తుంది.చివరి 40 మీటర్లు సహాయక చర్యలకు సవాల్ముఖ్యంగా 13.85 కిలోమీటర్ల పొడవైన సొరంగంలో చివరి 40 మీటర్లు సహాయక చర్యలకు సవాల్ గా మారింది. టన్నెల్లో 15 అడుగుల ఎత్తులో పదివేల క్యూబిక్ మీటర్ల మీద బురద పేరుకుపోయిందని ఇంజనీర్లు అంచనా వేస్తున్నారు. దీంతో ఆ బురదను బయటకు తీయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దట్టమైన చీకటితో పాటు గాలి కూడా లేకపోవడంతో అక్కడ సహాయక చర్యలకు



ఇబ్బంది నెలకొంది.రంగంలోకి మార్కోస్అధునాతన కెమెరాలను, పరికరాలను ఉపయోగించడానికి అవకాశం లేకుండా ఉంది. దీంతో కార్మికుల కోసం నేడు ఆపరేషన్ చేపట్టనున్నారు. నేల మీదైనా, నీటి మీదైనా, ఆకాశంలోనైనా, ఎక్కడైనా ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా సహాయక చర్యలకు దిగే సత్తా ఉన్న ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్ సభ్యులని మార్కోస్ అని పిలుస్తారు. కార్గిల్ తో పాటు కాశ్మీర్ తదితర ప్రాంతాలలో ప్రతికూల పరిస్థితులలోనూ ఫలితాలను సాధించిన చరిత్ర మార్కోస్ టీంకు ఉంది.మార్కోస్ తో పాటు బీఆర్వో టీం కూడామార్కోస్ తో పాటు బోర్డర్ రోడ్డు ఆర్గనైజేషన్ టీం కూడా సొరంగంలో చిక్కుకున్న వారి కోసం రంగంలోకి దిగుతుంది .గుట్టలు, పర్వత ప్రాంతాలు, సొరంగాల నిర్మాణాలు నిర్వహణ రికార్డ్ బీఆర్వో కు ఉంది. ఈ రోజు అత్యంత కీలకమైన రెస్క్యూ ఆపరేషన్ జరుపుతున్నారు. దీని కోసం మార్కోస్ టీం రంగంలోకి దిగింది.

# స్కూళ్లకు వరుసగా మరో రోజు సెలవు

**గోదావరి:**స్కూల్లకు మరో రోజు సెలవు ప్రకటించారు. రేపు (గురువారం) రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రాడ్యుయే ట్ .. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ రోజున ప్రభుత్వ ఉద్యోగులకు ఆప్షనల్ సెలవు ప్రకటించారు. పోలింగ్ జరిగే జిల్లాల్లో ప్రభుత్వ స్కూళ్ల సెలవు పైన స్పష్టత ఇచ్చా రు. తాజాగా ప్రయివేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలని అన్ని స్కూళ్లకు విద్యా శాఖ అధికారులు ఆదేశాలు ఇచ్చారు. దీంతో, ఎన్నికలు జరిగే జిల్లాల్లో రేపు అన్ని రకాల పాఠశాలలకు సెలవు ప్రకటించారు.ఏపీలో ఏడు జిల్లాల్లో రేపు (గురువారం) ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు పోలింగ్ జరగనుంది. అదే విధంగా ఉభయ గోదావరితో పాటుగాఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లాలో



పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికలు జరగను న్నాయి. ఇక, ఇప్పటికే ఎన్నికల సంఘ ం పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికల సిబ్బంది ఈసీ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకుం టున్నా రు. పోలింగ్ సామాగ్రి, భద్రత చర్యల పైన ఎన్నికల అధికా రులు కీలక సూచనలు చేస్తున్నారు. ఈ సారి ఎన్నికలు పోటీలో ఉన్న వారికి ప్రతి ష్ఠాత్మకంగా మారటం పోలింగ్ ఆసక్తి కరంగా మారుతోంది.స్కూల్స్ లో తెలుగు తప్పనిసరి.. తెలంగాణా ప్రభుత్వం సంచలన నిర్ణయం.. ఉత్తర్వులు!పోలింగ్ లో పాల్గొనే ప్రయివేటు సంస్థల ఉద్యోగులకు వెసులుబాటు కల్పించాలని సంస్థల యాజ మాన్యాలకు ఎన్నికల అధికారులు సూచన చేసారు. ఓటు వేసుకునేందుకు సమయం ఇవ్వాలని స్పష్టం చేసారు. ఇక, పలు ప్రాంతాల్లో పాఠశాలల్లోనూ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసారు. దీంతో, ఈ రోజు శివరాత్రి.. రేపు ఎమ్మెల్సీ పోలింగ్ ఉండటంతో ముంద స్తుగానే పాఠశాలలకు సెలవు ఖరా రు చేసారు. కాగా, ప్రయివేటు విద్యా సంస్థల విషయంలో కొంత సస్పెన్స్ కొనసాగింది. తాజాగా ఎన్నికల అధికారుల సూచన మేరకు జిల్లా కలెక్టర్లు సెలవు పైన విద్యా శాఖ అధికారులకు స్పష్టత ఇచ్చారు. దీంతో.. విద్యా శాఖ ఆధికారుల ఆదే శాలతో ప్రయివేటు విద్యా సంస్థలకు పేరెంట్స్ కు సెలవు గురించి మెసేజ్ లు పంపుతున్నారు.

# జీవీ రెడ్డి రీ ఎంట్రీ- బిగ్ ఆఫర్..


**హైదరాబాద్ :**టీడీపీలో జీవీ రెడ్డి ఎపిసోడ్ వివాదంగా మారింది. జీవీ రెడ్డి రాజీనామాతో పార్టీ కేడర్ అంతా ఒక్కటి అయింది. టీడీపీ నాయకత్వాన్ని నిలదీసింది. సోషల్ మీడియాలో వేలాది పోస్టింగ్స్ జీవీ రెడ్డికి మద్దతుగా వచ్చాయి. పార్టీ ఇలాంటి వారిని వదులుకోవద్దంటూ కేడర్ నినదించింది. చంద్రబాబు, లోకేష్ తమ వైఖరి మార్చుకోవాలని సూచనలు చేసారు. జీవీ రెడ్డి విషయంలో పునరాలోచన చేయా లని డిమాండ్ చేసారు. ఈ సమయంలో జీవీ రెడ్డి పైన టీడీపీ నాయకత్వం కొత్త ఆలోచన చేస్తున్న ట్లు పార్టీలో ప్రచారం సాగుతోంది. మరో ముఖ్య పదవి ఇచ్చేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది.జీవీ రెడ్డి రాజీనామాతోకూటమి ప్రభుత్వం లో ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి తాజాగా తన పదవితో పాటుగా టీడీపీకి రాజీ నామా చేసారు. ఫైబర్ నెట్ లో చోటు చేసుకున్న పరిణామాలు.. అక్కడ ఐఏఎస్ అధికారి తన నిర్ణయాలను అమలు చేయకపోవటం పైన జీవీ రెడ్డి మీడియా సమక్షంలో కీలక వ్యాఖ్యలు చేసారు. ఈ వ్యవహారాన్ని పార్టీ నాయకత్వం సీరియస్ గా తీసుకుంది. అంతర్గతంగా చర్చించాల్సిన అంశా లను ప్రభుత్వానికి డామేజ్ చేసే విధంగా ఓపెన్ గా మాట్లాడటం పైన మందలించినట్లు సమా చారం. దీంతో, జీవీ రెడ్డి తన పదవితో పాటుగా పార్టీకి రాజీనామా చేసారు. తాను భవిష్యత్ లో ఒక



ఏ పార్టీలో చేరనని జీవీ రెడ్డి స్పష్టం చేసారు.జీవీ రెడ్డి రాజీనామా పైన టీడీపీ కేడర్ స్పంది ంచింది. జీవీ రెడ్డి రాజీనామాకు ఆమో దించటం పైన కేడర్ ముక్తకంఠం తో ఖండించింది. చంద్ర బాబు, లోకేష్ ను పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా వేది కగా ప్రశ్నించారు. పార్టీ కోసం పని చేసే నేత లు, కేడర్ కంటే అధి కారులకే ప్రాధా న్యత ఇస్తారా అంటూ నిల దీసారు. ఆత్మగౌరవం కోసమే జీవీ రెడ్డి రాజీనామా చేసారంటూ.. ఆయనకు మద్దతుగా నిలిచారు. జీవీ రెడ్డిని వెంటనే పార్టీలోకి తీసుకోవాలన్న డిమాండ్ చేసారు. అధికారంలో లేనప్పుడే పార్టీ కోసం పోరాడిన వ్యక్తి.. ఇప్పుడు రాజీనామా చేయడంపై టీడీపీ పెద్దలే సమీక్ష చేసుకోవాలని చురకలు అంటించారు.తాజా ఆఫర్గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ నాయకత్వం పైన కేడర్ ఈ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయ టంతో ఇప్పుడు పార్టీ పునరాలోచనలో పడినట్లు సమాచారం. కేడర్ ఆగ్రహాన్ని తగ్గించేందుకు పార్టీ ముఖ్యులు ఇప్పటికే జీవీ రెడ్డితో టచ్ లోకి వెళ్లినట్లు టీడీపీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. తిరిగి పార్టీ లో యాక్టివ్ కావాలని కోరుతున్నారు. పార్టీ కేడర్ ఈ స్థాయిలో మద్దతుగా నిలుస్తున్న జీవీ రెడ్డికి కీలక పదవి ఇవ్వాలనే ప్రతిపాదన తెర మీదకు వచ్చినట్లు తెలుస్తోంది. జీవీ రెడ్డి తిరిగి పార్టీలో యాక్టివ్ అయితే.. ఆయనకు ఎమ్మెల్సీ గా అవకాశం ఇస్తారని ముఖ్య నేతల్లో చర్చ జరుగుతోంది. ఫైబర్ నెట్ పదవి మరో యువ నేతకు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. దీంతో, ఇప్పుడు జీవీ రెడ్డి పార్టీ నేతల ప్రతిపాదన పైన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు... జీవీ రెడ్డి ఎపిసోడ్ లో ఎలాంటి కరంగా మారుతోంది.

# ఐటీ ఉద్యోగుల్లో లివర్ ఇష్యూస్.. ఎంత ఎక్కువో చెప్పిన తాజా సర్వే

**హైదరాబాద్ :**హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయ విద్యార్థులు తాజాగా నిర్వహించిన ఒక సర్వే షాకింగ్ ఫలితాల్ని వెల్లడించటమే కాదు.. ఐటీ ఉద్యోగులకు ఒకలాంటి హెచ్చరికను చేసిందని చెప్పాలి. గంటల కొద్దీ ఆఫీసుల్లో సీట్లను వదలకుండా కూర్చోవటం.. విరామం లేకుండా పది.. పన్నెండు గంటలు పని చేయటంతో పాటు తీవ్రమైన ఒత్తిడి కారణంగా ఉద్యోగులకు ఊబకాయం మాత్రమే కాదు లివర్ (కాలేయం) సమస్యలు వస్తున్న విషయాన్ని గుర్తించారు.అది కూడా భారీగా.హెచ్ సీయూ పరిశోధకులు చేపట్టిన ఈ సర్వే ఫలితాలు ఆందోళనకు గురి చేసేలా.. ఐటీ ఉద్యోగులు తక్షణం తమ ఆరోగ్యం మీద ఫోకస్ చేయాల్సిన అవసరాన్ని చెప్పకనే చెప్పేశాయని చెప్పాలి. హెచ్ సీయూలోని మెడికల్ సైన్సెస్ విభాగం ప్రొఫెసర్లు కల్యాంకర్ మహదేశ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ అనిత.. రీసెర్చ్ స్కాలర్ భార్గవ్.. నందిత ప్రమోద్ లు ఏడాది పాటు నిర్వహించిన ఈ రీసెర్చ్ ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి.ఐటీ ఉద్యోగుల్ని కలుసుకొని వారిని గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు



చేయించారు. ఇలా టెస్టులు చేయించిన వారిలో 84 శాతం మందికి మెటాబాలిక్ డిస్ ఫంక్షన్ అసోసియేటెడ్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ఉందన్న విషయం వెల్లడైంది. దీనికి ఐటీ ఉద్యోగుల జీవనశైలి.. పని ఒత్తిడితోపాటు.. వారి ఆహారం కూడా ఒక కారణంగా తేల్చారు. ఐటీ ఉద్యోగులు తీసుకునే ఆహారంలో అధిక క్యాలరీలతో పాటు తియ్యటి శీతల పానీయాలు ఉండటం.. శారీరక శ్రమ లేకపోవటంతోనే ఊబకాయం.. లివర్ సమస్యలు వస్తున్నట్లుగా గుర్తించారు.2023 జూన్ నుంచి 2024 జూన్ వరకు 3450 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. వైద్య పరీక్షలు చేయించుకున్న ఐటీ ఉద్యోగుల్లో 84 శాతం మంది ఊబకాయం.. ఫ్యాటీలివర్ తో పాటు ఇతర సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఇందులో ఐదు శాతం మందికి కాలేయం చుట్టూ కొవ్వు పేరుకుపోయింది. 71 శాతం యువకుల్లోనూ ఊబకాయం ఎక్కువగా ఉన్నట్లుగా గుర్తించారు. 34 శాతం మందిలో జీర్ణక్రియ అపసవ్యంగా ఉందని.. ఆహారం తక్కువగా తీసుకుంటునన అజీర్ణం సమస్య వీరిని వేధిస్తోందని.. దీనికి తోడు 10 శాతం మంది షుగర్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లుగా తేల్చారు. సో.. ఐటీ ఉద్యోగులే కాదు.. ఇతర రంగాల్లో పని చేసే వారు సైతం తాము తీసుకునే ఆహారం.. పని మీద కాస్త ఫోకస్ చేసి.. ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది

# లైన్లోకి బీజేపీ.. కాకా పట్టేస్తున్నారు.. !

**ఉత్తరాంధ్ర :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బీజేపీ తాజాగా మరోసారి యాక్టివ్ అయింది. నిన్నటి వరకు మౌనంగా ఉన్న నాయకులు.. ఇప్పుడు లైన్లోకి వచ్చేశారు. సార్.. ఏం చేస్తున్నారు? అంటూ.. సీనియర్ నాయకులను లైన్లోకి తెచ్చుకుంటున్నారు.దీనికి కారణం.. తాజాగా ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడమే. ఇది బయటకు వచ్చిన తర్వాత.. బీజేపీ నేతల ఫోన్లు మోగుతున్నాయి.మొత్తం 5 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. సమయం కూడా చాలా చాలా తక్కువగా ఉంది. పైగా.. ఈలోగా.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారం కూడా ఉంది. దీంతో మరింత తక్కువ సమయం లోనే నేతలను ఎంపిక చేయాల్సి ఉండడంతో నేతలు ఖంగారు పడుతున్నారు. పైగా.. కూటమి సర్కారు లోని మెజారిటీ స్థానాలు టీడీపీ చేతిలో ఉన్న నేపథ్యంలో ఇప్పుడు ప్రకటించిన 5 ఎమ్మెల్సీ స్థానాల్లో 3 స్థానాలను ఖచ్చితంగా ఆ పార్టీ తీసుకుంది.ఇక, మిగిలిన రెండు స్థానాల్లో 1 జనసేన తీసుకోవడం ఖాయం. సో.. మిగిలిన 1 స్థానమైనా బీజేపీ దక్కే అవకాశం ఉంటుంది. కానీ, ఇద్దరు కీలక నాయకులు ఈ సారి మండలిలో అధ్యక్షా అనేందుకు రెడీ అయ్యారు. వీరిలో ఒకరు రాష్ట్రస్థాయిలో పార్టీని నడిపిన నాయకుడు కాగా.. మరొకరు ఉత్తరాంధ్రకు చెందిన మాజీ ఎమ్మెల్సీ. ఈ ఇద్దరికీ ఆర్ ఎస్ ఎస్తోనూ బలమైన బంధం ఉంది. గతంలోనూ ఎమ్మెల్సీలుగా చేసిన అనుభవం కూడా ఉందిఈ నేపథ్యంలో ఇద్దరు నాయకులు కూడా.. బీజేపీ సీనియర్లు నుంచి ఎంపీల వరకు కాకా పడుతున్నట్టు తెలిసింది. అంతేకాదు.. మరొక నాయకుడికి జాతీయ పార్టీ నాయకులతో సత్సంబంధాలు ఉన్న నేపథ్యం లో అక్కడ నుంచి నరుక్కొస్తున్నారని ప్రచారం జరుగుతోంది. సో.. దీనిని బట్టి.. ఆ ఇద్దరికి ఎవరికి టికెట్ దక్కుతుందో



చూడాలి. మరోవైపు.. టీడీపీ నాయకులు 4 స్థానాలు తమవేనని.. ఒకటి మాత్రమే జనసేనకు ఇస్తున్నామని చెబుతున్నారు.

# బంగ్లాకు పెను ప్రమాదం పొంచి ఉందా? ఆ దేశ ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్యలు



**బంగ్లాదేశ్ :**అనూహ్యరీతిలో బంగ్లాదేశ్ లో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల గురించి తెలిసిందే. మైనార్టీ వర్గాలపై పెద్ద ఎత్తున దాడులకు పాల్పడటం.. భారత వ్యతిరేకత అంత కంతకూ ఎక్కువైపోవటమే కాదు.. హసీనా సారథ్యంలోని అవామీ లీగ్ శ్రేణుల్ని టార్గెట్ చేసుకొని మరీ ప్రతీకార దాడులు.. విధ్వంస కార్యకలాపాలు జరుగుతున్న వైనంపై పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా తాజాగా ఆ దేశ ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.బంగ్లాదేశ్ లోని రాజకీయ పార్టీలను ఉద్దేస్తూ.. రాజకీయ నేతలు తమలో తాము పోట్లాడుకోవద్దని.. ఈ అంతర్గత పోరు దేశ సార్వభౌమత్వానికి పెనుముప్పు కలిగిస్తుందంటూ వ్యాఖ్యానిం చారు. దేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని.. నేరసు ్థలు దీన్ని అనుకూలంగా మలుచుకుంటున్నట్లుగా పేర్కొన్నారు. దేశంలో శాంతిభద్రతల క్షీణతకు కొన్ని కారణాలు ఉన్నట్లుగా పేర్కొన్న ఆయన.. 'మనమంతా గొడవల్లో నిమగ్నమై ఉన్నాం. మనలో మనమే పోట్లాడుకుంటున్నాం. విభేదాల్ని పక్కన పెట్టకు ండా అనవసర వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటం.. ఘర్షణలకు దిగటం ద్వారా దేశ స్వాతంత్ర్యం.. సార్వభౌమాధికారం ప్రమాదంలో పడుతుంది. ఇలాంటి పరిస్థితులను దుండగులు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు" అని పేర్కొన్నారు. బంగ్లాదేశీయులంతా ఐక్యంగా ఉండి దేశాన్ని కాపాడుకోవాలన్న ఆయన.. తాను ఈ విషయాన్ని మళ్లీ.. మళ్లీ హెచ్చరిస్తున్నానని పేర్కొన్నారు. ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నోటి నుంచి షాకింగ్ వ్యాఖ్యలు వచ్చాయి. తానిప్పుడే హెచ్చరిస్తున్నాని.. ఆ తర్వాత తాను అప్రమత్తం ఎందుకు చేయలేదని తనను భవిష్యత్తులో అనొద్దంటూ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. తనకు ఎలాంటి వ్యక్తిగత ఆశలు.. ఆశయాలు లేవన్న ఆర్మీ చీఫ్.. 'దేశాన్ని మళ్లీ సాధారణ స్థితికి తీసుకురా వాలనుకుంటున్నాను. ఆ పై విశ్రాంతి తీసుకుంటా. సైన్యం సైతం తమ బ్యారక్ లకు వెళ్లిపోతుంది. దేశంలో ఎన్నికల నిర్వహణకు 18నెలలు పడుతుందని గతంలోనే చెప్పా. ఇప్పుడు అలాంటి పరిస్థితుల్లోనే ఉన్నాం' అని పేర్కొన్నారు. మరి.. తమ దేశ ఆర్మీచీఫ్ చేసిన హెచ్చరికను బంగ్లాదేశ్ నేతలు ఏ మాత్రం సీరియస్ గా తీసుకుంటారో చూడాలి.

# ఉత్తరాంధ్రా ఎమ్మెల్సీ ఫలితం మార్చేది వారేనా ?

**ఉత్తరాంధ్ర :**ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మరి కొద్ది గంటలలో జరగబో తున్నాయి. ప్రచారం మాత్రం గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి పీక్స్ లోకి వెళ్ళింది. సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ 6 ఏళ్ల పదవీ కాలం పూర్తి చేసుకుని మరో చాన్స్ కోరుకుంటున్నారు. ఆయనకు టీడీపీ కూటమి మద్దతు ప్రకటించింది. దాంతో గట్టిగానే పోటీలో ఉన్నారు.ఇక రెండు సార్లు ఎమ్మె ల్సీగా పనిచేసిన గాదె శ్రీనివాస నాయుడుని తక్కువ అంచనా వేయడానికి లేదు. బలమైన సామాజిక వర్గం నేపథ్యం ఆయనకు ఉంది. దాంతో పాటు గతంలో పనిచేసిన అనుభవం ఎన్నికల వ్యూహాలు ఉండనే ఉన్నాయి. ఆయనకు బీజేపీ మొదట్లో మద్దతు ఇచ్చింది. కానీ ఇపుడు కూటమి పార్టీలు రఘువర్మకే సపోర్టు అని అంటున్నాయి.అదే విధంగా ఈసారి ఒక మహిళా అభ్యర్ధిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంలో దూసుకుని పోయారు. ఆమె విజయగౌరి. యూటీఎఫ్ నుంచి ఆమె బరిలో ఉన్నారు. యూటీఎఫ్ అంటే వామపక్ష



అనుబంధ ఉద్యోగ సంస్థగా గుర్తింపు ఉంది. ఉత్తరాంధ్రాలో యూటీఎఫ్ ని బలం హెచ్చుగా ఉంటుంది అని చెబుతారు. ఒక్క ఓటూ పొల్లు పోనీయకుండా వేసుకునే నేర్పు ఓర్పు యూటీఎఫ్ కి ఉందని అంటారు.ఇక విజయగౌరికి ప్లస్ పాయింట్స్ ఏంటి అంటే ఆమె మహిళగా పోటీలో ఉండడం. ఆమె ప్రత్యర్థులు అయిన రఘువర్మ గాదె శ్రీనివాసులునాయుడు ఇద్దరినీ ఉపాధ్యాయులు ఇప్పటికే చూసేశారు. వారి పనితీరు గురించి పూర్తి అవగాహన ఉంది. దాంతో విజయగౌరి ఫ్రెష్ అన్న ఆలోచనతో ఆమె ఏమి చేస్తుందో అన్న ఉత్కంఠతో ఒక చాన్స్ ఇస్తే మాత్రం ఆమె కొత్త ఎమ్మెల్సీ అవుతారు. ఇది ఆమెకు అనుకూలించే అంశం.అంతే కాకుండా విజయగౌరి ఉపాధ్యాయ ఉద్యమంలో చాలా ఎక్కువగా పాలొంటారు. ఆమె నాయకత్వ లక్షణాల గురించి అందరికీ తెలుసు. ఉత్తరాంధ్రాలో మొత్తం ఉపాధ్యాయ ఓట్లు 22 వేల 493 ఉంటే అందులో అత్యధిక శాతం మహిళా టీచర్లు ఉన్నారు. ఈ సెక్షన్ లో మొగ్గు కనుక ఆమె వైపు తిరిగితే మహిళా ఎమ్మెల్సీ మాకు కావాలని అనుకుంటే కచ్చితంగా ఆమెకే అవకాశాలు ఉంటాయని అంటున్నారు.( పస్తుతానికి చూస్తే ముగ్గురు అభ్యర్థుల మధ్య హెూరా హెూరీ పోరు ఉంది. వీరి వెనక మూడు బలమైన ఉపాధ్యాయ సంఘాలు ఉన్నాయి. అలా సాలిడ్ ఓట్లు వీరికి ఉన్నాయి. అయితే వీరిలో ఎవరికి టీచర్లు పట్టం కడుతారు అన్నది చూడాలి రఘువర్మకు కూటమి మద్దతుగా నిలిస్తే విజయగౌరికి వైసీపీ మద్దతుగా ఉంటోందని ప్రచారం సాగుతోంది. దాంతో ఈ గెలుపు వెనక కూడా రాజకీయ సమీకరణలు లెక్కలు చాలానే ఉంటాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## జగన్ ను సభకు రావటానికి అలా చేయాలట..
# ఆది ఐడియా విన్నారా?



**కడప :**వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీ సమావేశాలకు రప్పించటం.. ఆయన్ను సభలో ఉంచి మాట్లాడేలా చేయటం కోసం జరుగుతున్న కసరత్తు అంతా ఇంతా కాదు. తాజాగా ఇదే అంశంపై ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి. జగన్ సభకు రావాలన్న ఆయన.. అందుకోసం ఏపీ స్పీకర్ కానీ.. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామక్రిష్ణరాజు కానీ ఆయన్ను కలవాలన్న సూచన చేయటం ఆసక్తికరంగా మారింది.డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు ఛైర్ లో కూర్చున్న వేళ.. మాట్లాడిన ఆదినారాయణ రెడ్డి.. "మీరు కానీ స్పీకర్ కానీ జగన్మోహన్ రెడ్డిని కలవాలి. ఆయనకు ఎక్కువసేపు మైకు ఇస్తాం. వచ్చి మాట్లాడాలని కోరండి. కావాలంటే మీ వెంట నేనూ వస్తాను. తమ ఎమ్మెల్యేలకు రెండు నిమిషాల చొప్పునే సమయం ఇస్తున్నారని కడప ఎంపీ అవినాశ్ రెడ్డి అంటునానారు. 11 మంది ఎమ్మెల్యేలకు కలిపి 22 నిమిషాల్ని జగనే మాట్లాడొచ్చు కదా?' అంటూ వ్యాఖ్యానించారు.అసెంబ్లీకి జగన్ రావాలి.. కావాలి అని మీరు కోరుకుంటున్నారు కానీ.. అది నెరవేరేలా కనిపించటం లేదన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు వ్యాఖ్యలకు స్పందించిన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి 'మీ వెంట నేనూ వస్తా జగన్ దగ్గరకు వెళదాం' అని వ్యాఖ్యానించారు. మొత్తానికి జగన్ ను సభకు తీసుకొచ్చేందుకు జరుగుతున్న కసరత్తు చూస్తే.. ఆయనకు ఏదో రకంగా సభకు తీసుకురావాలన్న తపన కూటమికి చెందిన కొందరునేతల్లో మాత్రం చాలా ఎక్కువగా కనిపిస్తుందని మాత్రం చెప్పకతప్పుద.

# నన్ను చంపేందుకు కుట్ర..
# బాంబ్ పేల్చిన ఎలన్ మస్క్

**అమెరికా:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అండతో అమెరికా ప్రభుత్వంలోని వ్యవస్థలను ప్రక్షాళన చేస్తున్నారు ఎలన్ మస్క్. డోజ్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసి అవినీతిని, అసమర్థతను, పనులు చేయని అధికారులపై కొరఢా ఝులిపిస్తున్నారు. ఈ వ్యవహారం ఇప్పటికే చాలా మందికి రుచించక మస్క్ కు వ్యతిరేకంగా మారారు. తాజాగా మస్క్ కూడా ఈ సంస్కరణల వల్ల తన ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతోందని సంచలన కామెంట్స్ చేశారు



.ప్రపంచంలో అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ ఇటీవల డెమోక్రాటిక్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను చంపేందుకు డెమోక్రాట్లు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'డోజ్' సంస్కరణలు వారికి ఇష్టంలేదని, పన్ను చెల్లింపుదారుల ధనం దుర్వినియోగం అవుతున్న విషయాలను వెలికితీస్తున్నందుకు డెమోక్రాట్లు తనపై దాడి చేసి చంపేందుకు కుట్ర పన్నుతున్నారని మస్క్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.ఓ యూజర్ ట్విట్టర్‌లో పన్ను చెల్లింపుదారుల ధనం దుర్వినియోగం అవుతున్న విషయాన్ని మస్క్ వెలికితీస్తున్నారని పోస్ట్ చేశారు. దీనికి స్పందించిన మస్క్, "అవును, అందుకే డెమోక్రాట్లు నన్ను చంపేందుకు ప్రయత్నిస్తున్నారు" అని రిప్లై ఇచ్చారు. మస్క్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు ఆయన అందించలేదు. డెమోక్రాటిక్ పార్టీ నుండి కూడా ఈ విషయంపై అధికారిక స్పందన రాలేదు. మస్క్ గతంలో కూడా రాజకీయ అంశాలపై తన అభిప్రాయాలను బహిరంగంగా వ్యక్తపరిచారు. అయితే, ఈసారి చేసిన ఆరోపణలు మరింత తీవ్రంగా ఉండటంతో వివిధ వర్గాల నుండి స్పందనలు వస్తున్నాయి.

# మాజీ ఎంపీకి జీవితఖైదు!

**న్యూఢిల్లీ:**1984లో దేశ రాజధాని దిల్లీలో చోటుచేసుకున్న సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌కు జీవిత ఖైదు విధిస్తూ దిల్లీ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. సరస్వతీ విహార్ ప్రాంతంలో జస్వంత్ సింగ్, ఆయన కుమారుడు తరుణ్‌దీప్ సింగ్‌ను హత్య చేసిన కేసులో ఇటీవల దోషిగా తేలిన ఆయనకు శిక్ష ఖరారైంది.కోర్టు తీర్పు ప్రకారం 1984లో అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ హత్య అనంతరం చెలరేగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల సమయంలో సజ్జన్ కుమార్ కేవలం పాలుపంచుకున్న వ్యక్తి మాత్రమే కాదని, అతడు ఒక బృందానికి నాయకత్వం వహించినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నట్లు పేర్కొంది. ఈ కేసులో ఆయన పాత్రను తీవ్రంగా పరిగణిస్తూ కోర్టు ఈ కఠినమైన శిక్ష విధించింది.–ఇప్పటికే జైల్లో ఉన్న సజ్జన్‌సిక్కు అల్లర్లకు సంబంధించిన మరో కేసులో కూడా సజ్జన్ కుమార్ జీవిత ఖైదు



అనుభవిస్తున్నారు. ప్రస్తుతం ఆయన తిహార్ జైల్లో ఉన్నారు. అంతేగాక, సిక్కులపై జరిగిన అల్లర్లకు సంబంధించి మరో రెండు కేసులు కోర్టుల్లో పెండింగులో ఉన్నాయి. ఈ తీర్పుతో న్యాయ వ్యవస్థ నిందితులను శిక్షించేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టమైంది.– 1984 అల్లర్ల నేపథ్య ం1984 అక్టోబర్ 31న ప్రధాన మంత్రి ఇందిరా గాంధీని ఆమె సొంత భద్రతా సిబ్బందిలోని ఇద్దరు సిక్కు వ్యక్తులు హత్య చేయగా దేశవ్యాప్తంగా సిక్కులపై అల్లర్లు చెలరేగాయి. ఈ హింసాకాండలో దిల్లీలో వేలాది మంది సిక్కులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు రాజకీయ నాయకులు ఈ అల్లర్లకు ప్రేరేపించారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. వారిలో సజ్జన్ కుమార్ కూడా ఒకరు.– న్యాయం జరిగిందంటున్న సిక్కులుఈ తీర్పు 1984 అల్లర్ల బాధిత కు టు ంబాలకు న్యాయం జరిగిందన్న నమ్మకాన్ని ఇస్తోంది. సిక్కు సమాజం దీనిని ఆలస్యమైనా కానీ గెలుపుగా భావిస్తోంది. న్యాయస్థానం చేసిన ఈ తీర్పు ద్వారా బాధిత కుటుంబాలకు న్యా యస్థానం మెరుగైన న్యాయవిచారణ అందించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ తీ ర్పుతో 1984 అల్లర్ల బాధితులకు తగిన న్యాయం జరిగినట్లు భావిస్తున్నప్పటికీ, ఇంకా పెం డి ంగ్‌లో ఉన్న ఇతర కేసులపై కూడా త్వరగా తీర్పులు రావాలని బాధితుల ఆశిస్తున్నారు.

# తిరుపతి తొక్కిసలాట వెనుక
# వారే కారణం, వాట్ నెక్ట్స్



**తిరుపతి :**తిరుపతి తొక్కిసలాట ఘటన సంచలనం రేపింది. ఆరుగురు భక్తులు ఈ ఘటనలో ప్రాణాలు కో ల్పోయారు. ప్రభుత్వం ఘటన తరువాత కొందరు అధికారుల పైన చర్యలు తీసుకుంది. డిప్యూటీ సీఎం పవన్ ఈ ఘటన పట్ల క్షమాపణ చెప్పారు. బాధితులకు టీటీడీ పరిహారం చెల్లించింది. ఇక, ఈ ఘటన పైన విచారణ కోసం ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించింది. విచారణ సమయం లో బాధితులు కీలక అంశాలను వెల్లడించారు.తిరుపతి తొక్కిసలాట ఘటన వెనుక కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటన పై ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిటీ విచారణ కొనసాగుతోంది. జస్టిస్ సత్యానారాయణ మూర్తి ఈ ఘటన పైన విచారణ వేగవంతం చేసారు. తాజాగా విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో బాధితులను విచారించారు. విశాఖ నుంచి ఒకరు, పాలకొల్లు నుంచి మరొకరు ఈ విచారణలో పాల్గొన్నారు. టీటీడీ, పోలీసుల అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తన భార్య శాంతి మృతి చెందిందని విశాఖకు చెందిన వెంకటేష్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.తొక్కిసలాట ఘటన వేళ చోటు చేసుకున్న పరిణామాలను ఆయన వివరించారు. మరో బాధితుడు ధనకుమార్ అనే వ్యక్తి పాలకొల్లు నుంచి విచారణకు హాజరయ్యారు. తొక్కిసలాట లో తీవ్రంగా గాయపడ్డానని పేర్కొన్నారు. విజయనగరం నుంచి మరో ఇద్దరు రావాల్సి ఉండగా.. వారు గైర్హాజ రయ్యారు.

# ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి రూ.44 లక్షల కోట్లు అవసరం



**రష్యా:**యుద్ధం అంటే వినాశనం.. ఈ ఆధునిక ప్రపంచంలో యుద్ధం చేసే నష్టం అంతా ఇంతాకాదు.. అభివృద్ధి పయనంలో పోవాల్సిన ఈ సమాజంలో యుద్ధంతో 20 ఏళ్లు వెనక్కి పడిపోతాం. రష్యా–ఉక్రెయిన్ యుద్ధంతో ఇప్పుడు అదే జరిగింది. ఉక్రెయిన్ యుద్ధ నష్టంతో అత: పాతాళానికి పడిపోయింది. దీంతో ఉక్రెయిన్ పునర్నిర్మాణం అనుకున్నంత ఈజీ కాదు.. ప్రపంచ బ్యాంక్ అంచనా ప్రకారం లక్షల కోట్ల అవసరం.ఉక్రెయిన్‌లో మౌలిక సదుపాయాల పునర్నిర్మాణం కోసం దాదాపు 524 బిలియన్ డాలర్లు (రూ.44 లక్షల కోట్లు) అవసరమని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. ఇది 2024లో ఉక్రెయిన్ స్థూల దేశీయోత్పత్తి కంటే మూడు రెట్లు అధికమని పేర్కొంది. ఇదే అంశాన్ని ఐక్యరాజ్యసమితి యూరోపియన్ కమిషన్, ఉక్రెయిన్ ప్రభుత్వం కూడా పేర్కొన్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ ప్రారంభమై మూడేళ్లు పూర్తయిన నేపథ్యంలో దేశంలోని మౌలిక సదుపాయాలపై భారీ విధ్వంసం చోటుచేసుకున్నది. అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం, ఉక్రెయిన్ మౌలిక సదుపాయాల్లో దాదాపు 70% వరకు నాశనం అయింది.– పునర్నిర్మాణానికి అవసరమైన నిధులుగత అధ్యయనాల ప్రకారం.. తొలి రెండేళ్ల విధ్వంసం నుంచి కోలుకోవడానికి 486 బిలియన్ డాలర్లు అవసరమని అంచనా వేశారు. కానీ గడిచిన ఏడాదిలో మరింత నష్టం వాటిల్లింది. ఉక్రెయిన్ ప్రధానంగా హౌసింగ్, రవాణా, ఎనర్జీ, విద్య, వాణిజ్య రంగాల్లో తీవ్రంగా నష్టపోయింది. ఈ నేపథ ్యంలో 2025 సంవత్సరానికి గాను ప్రాథమిక అవసరాలను తీర్చేందుకు 7.37 బిలియన్ డాలర్లు కేటాయించినట్లు ఉక్రె యిన్ ప్రధాని డెనిస్ ష్మిహల్ తెలిపారు. అయితే ఇంకా 10 బిలియన్ డాలర్ల కొరత ఉందని పేర్కొన్నారు.– ప్రధాన నష్టాల ుఉక్రెయిన్‌లో 13% గృహ సముదాయాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. అంటే సుమారు 2.5 మిలియన్ గృహాలు ప్రభావితమయ్యాయి. ముఖ్యంగా ఎనర్జీ రంగంలో ధ్వంసమైన ఆస్తులు గత ఏడాదిలోనే 70% పెరిగాయి. ఇతర రంగాల్లో జరిగిన నష్టం ఇలా ఉంది:
–హౌసింగ్ సెక్టార్: 84 బిలియన్ డాలర్లు– రవాణా రంగం: 78 బిలియన్ డాలర్లు–ఎనర్జీ అండ్ మైనింగ్: 68 బిలియన్ డాలర్లు–పరిశ్రమలు, వాణిజ్య రంగం: 64 బిలియన్ డాలర్లు– వ్యవసాయ రంగం: 55 బిలియన్ డాలర్లుకేవలం ధ్వంసమైన భవనాల శిథిలాలను తొలగించేందుకు కూడా 13 బిలియన్ డాలర్లు ఖర్చవుతుందని అధ్యయనాలు పేర్కొన్నాయి.– ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి అంతర్జాతీయ సహాయంఉక్రెయిన్ పునర్నిర్మాణానికి ప్రపంచ దేశాలు, అంతర్జాతీయ సంస్థలు సహాయం అందిస్తున్నాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్, ఇతర పశ్చిమ దేశాలు ఆర్థిక, సాంకేతిక మద్దతును అంది స్తునా ్నయి. అయితే ఉక్రెయిన్‌లో పునర్నిర్మాణ ప్రక్రియ మరింత వేగ ంగా జరగాలంటే భారీ స్థాయిలో నిధులు అవసరం. రష్యా దాడ ుల ప్రభావం నుండి కోలుకుని, దేశాన్ని తిరిగి అభివృద్ధి పథం లోకి తీసుకురావడానికి అభిప్రాయపడింది.

# దుబాయ్ లో మరణించిన కేదార్ ప్లాట్ లో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే?

**దుబాయ్ :**టాలీవుడ్ యువ నిర్మాత కేదార్ సెలగంశెట్టి మంగళవారం దుబాయ్ లో కన్నుమూసినట్లుగా వార్తలు రావటం తెలిసిందే. ఒక వివాహ వేడుకకు వెళ్లిన అతను.. నిద్రలోనే కన్నుమూసినట్లుగా చెబుతున్నారు. సినీ.. రాజకీయ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం నిర్మాత కేదార్ కన్నుమూసినట్లుగా సమాచారం వస్తున్నా.. అధికారికంగా మాత్రం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన వెలువడలేదు. అయితే.. ఈ వ్యవహారంలో మరో కోణం ఇప్పుడు బయటకు వచ్చింది.విజయదేవరకొండ సోదరుడు ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన గం గం గణేషా మూవీకి కేదారే నిర్మాత. కేదార్ పై గతంలో డ్రగ్స్ పార్టీ లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది రాడిసన్ హోటల్ డ్రగ్స్ ఉదంతంలో అతన్ని అరెస్టు చేశారు. దుబాయ్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేయటంతో పాటు.. టాలీవుడ్ లోని పలువురు అగ్రహీరోలకు సన్నిహితుడిగా పేరుంది.హైదరాబాద్ మహానగరంలోని పలు పేరున్న రియల్ ఎస్టేట్ యజమానుల కుటుంబాలతో పాటు రాజకీయ.. సినిమా రంగాలకు చెందిన ప్రముఖులతోనూ కేదార్ కు మంచి లింకులు ఉన్నట్లుగా చెబుతున్నారు. దుబాయ్ లో



కన్నుమూసిన ప్లాట్ లోనే బీఆర్ఎస్ కు చెందిన ఒక మాజీ ఎమ్మెల్యే కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించటం లేదు.అనుమానాస్పద మరణంగా దుబాయ్ పోలీసులు నమోదు చేశారని.. ప్రస్తుతం సదరు మాజీ ఎమ్మెల్యేను పోలీసులు ప్రశ్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. కేదార్ కు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా? ఇద్దరు ఒకే ప్లాట్ లో ఎందుకు ఉంటున్నారు? లాంటి ప్రశ్నలతో పాటు.. సదరు ప్లాట్ యజమాని ఎవరు? వీరిద్దరు ఎప్పటి నుంచి అక్కడ ఉంటున్నారు? లాంటి అంశాలపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. సదరు మాజీ ఎమ్మెల్యే నాలుగు నెలలుగా దుబాయ్ లోనే ఉంటున్నారని.. అక్కడే వ్యాపారాలు చేస్తున్నట్లుగా చెబుతున్నారు .దుబాయ్ లోని అత్యంత ఖరీదైన జుమేరియా ప్రాంతంలోనే కేదార్ తో పాటు సదరు మాజీ ఎమ్మెల్యే కూడా ఉన్నట్లు తెలుస్తోంది. పలువురు సినీ.. రాజకీయ ప్రముఖులతో కేదార్ దుబాయ్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లుగా చెబుతున్నారు. కేదార్ ప్రత్యేకంగా ప్రైవేటు విమానాన్ని కూడా వినియోగిస్తారని చెబుతున్నారు. కేదార్ నిర్మాతగా మారక ముందు హైదరాబాద్ మహానగరంలోని ఒక పబ్ లో భాగస్వామిగా ఉన్నట్లుగా చెబుతారు. గత ఏడాది ఫిబ్రవరి 26న డ్రగ్స్ కేసులో కేదార్ పేరు వెలుగులోకి రాగా.. సరిగ్గా ఏడాది తర్వాత ఫిబ్రవరి 25న కేదార్ దుబాయ్ లో మరణించటం విస్మయానికి గురి చేస్తోంది. ఈ మరణంతో పాటు అతడితో ఉన్న మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు సంబంధించిన వివరాలు బయటకు రావాల్సి ఉంది.

# దేశీయంగా పీసీ వినియోగంలో ఏ కంపెనీ అగ్రస్థానంలో ఉంది?

**న్యూఢిల్లీ:**అంతకంతకూ పెరుగుతున్న వినియోగానికి తగినట్లుగా పర్సనల్ కంప్యూటర్లు (పీసీ) డిమాండ్ పెరుగుతోంది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 2024లో పీసీ డిమాండ్3.8 శాతం మేరకు పెరిగిన వైనాన్ని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. 2024లో మొత్తం 14.4 మిలియన్ యూనిట్ల (మిలియన్ అంటే పది లక్షలు) పీసీల రవాణా జరిగినట్లుగా మార్కెట్ రీసెర్చ్ సెంటర్ ఐడీసీ వెల్లడించింది. ప్రస్తుతం ఏఐ ఆధారిత.. గేమింగ్ పీసీలకు డిమాండ్ ఎక్కువగా ఉన్నట్లుగా పేర్కొంది.ఇటీవల కాలంలో రూపాయి బలహీనపడటంతో పీసీల ధరలు పెరిగేందుకు కారణమైందని.. ఇది చిన్న.. మధ్యస్థాయి వ్యాపార సంస్థలతో పాటు.. వినియోగ విభాగంపై ప్రభావం చూపినట్లుగా చెబుతోంది. ఇక..
దేశీయ మార్కెట్ లో పీసీల్లో ఎవరు ఏ స్థానాల్లో ఉన్నారన్న వివరాల్ని వెల్లడించింది. 2024లో హెచ్ పీ తన అధిక్యతను ప్రదర్శించింది. మొత్తం మార్కెట్లో 30.1 శాతం పీసీల రవాణాతో హెచ్ పీ అగ్రస్థానంలో నిలిచింది.లెనోవో సంస్థ 17.2 శాతం పీసీలను రవాణా చేసిందని.. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 7.3 శాతం వృద్ధి సాధించిందని పేర్కొంది. డెల్ 16.1 శాతంతో మూడో స్థానంలో నిలిచింది. ఈ సంస్థ పీసీలు 8.1 శాతం వార్షిక వృద్ధిని ప్రదర్శించాయి. తైవాన్ కు చెందిన ఏసర్ 15.1 శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకోవగా.. ఆసుస్ మార్కెట్ వాటా కూడా పెరిగిన విషయాన్ని వెల్లడించారు.ఈ ఏడాది పీసీ అమ్మకాల డిమాండ్ ను చూస్తే.. వెయ్యి డాలర్లు.. అంతకు పై ఖరీదైన ప్రీమియం నోట్ బుక్ లకు 13.8 శాతం పెరిగినట్లుగా పేర్కొన్నారు. పీసీల డిమాండ్ అంతర్జాతీయ సంస్థలు మాత్రమే కాదు ప్రభుత్వ విభాగాల నుంచి డిమాండ్ అధికంగా ఉన్నట్లుగా రిపోర్టు వెల్లడించింది. 2024లో చివరి మూడు నెలల కాలంలో పీసీల



మార్కెట్ 6.9 శాతం.. నోట్ బుక్ విభాగంలో 9.6 శాతం వృద్ధిని ప్రదర్శించాయి. షిప్ మెంట్లను మరింత లోతుగా చూస్తే.. నోట్ బుక్ లు 4.5 శాతం.. డెస్కు టాప్ లు 1.8 శాతం మేర వృద్ధిరేటును నమోదు చేసినట్లుగా పేర్కొన్నారు.

# మోదీని ఢీ కొడుతున్న తమిళ 'బాషా'..

**తమిళనాడు :**సరిగ్గా 30 ఏళ్ల కిందట విడుదలైంది సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన 'బాషా' సినిమా. మొదట సాదాసీదా సినిమా అనుకు న్నా.. తెలుగులోనూ దుమ్మురేపింది. రజనీ నోటి నుంచి వచ్చిన ఒక్కో డైలాగ్ ఒక్కో తూటాలా పేలాయి. ఇప్పటికీ 'బాషా' అంటే ఓ ట్రెండ్ సెట్టర్. అయితే, అది సినిమాల్లో.. కానీ, రాజకీయాల్లోనూ ఓ 'బాషా' ఇప్పుడు చర్చనీయం అవుతు న్నారు.'ముత్తువేల్ కరుణానిధి'.. భారత రాజకీయాల్లో ఈయ నది చెరగని ముద్ర. తమిళనాడు ముఖ్యమంత్రిగా పలుసార్లు పనిచేసిన కరుణ.. పక్కా తమిళవాది. హిందీ వ్యతిరేకి. ఆయన హయాంలోనే హిందీ వ్యతిరేక ఉద్యమం తమిళ గడ్డపై తీవ్రంగా సాగింది. ఒకరకంగా కరుణ రాజకీయ పునాదులను పటిష్ఠం చేసింది.ఇప్పటి విషయానికి వస్తే కరుణానిధి రాజకీయ వారసుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా 'భాష'నే తన రాజకీయ ఆయుధంగా వాడుకుంటున్నారు. వైద్య విద్య ప్రవేశ పరీక్ష 'నీట్' ను వ్యతిరేకించడం గానీ.. మోదీ సర్కారు తీసుకొచ్చిన కొత్త జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)ను తిప్పికొట్టడంలోగానీ స్టాలిన్ ఎక్కడా తగ్గడం లేదు.భావోద్వేగాన్ని



రెచ్చగొట్టేలా..తమిళులకు భాషాభిమానం చాలా ఎక్కువ. హిందీ మీద వ్యతిరేకత కూడా అదే స్థాయిలో ఉంటుంది. అందుకే స్టాలిన్ ప్రభుత్వం ఎన్ఈపీని అమలు చేసేది లేదని కుండబద్దలు కొడుతోంది. ఎన్ఈపీ ద్వారా హిందీని బలవంతంగా తమపై రుద్దడమే కేంద్రం ఉద్దేశం అని స్టాలిన్ తమిళుల్లో బ,ా ఎో ద్వే గా ల న ం రెచ్చగొడుతున్నారు.జనాభా నియంత్రణ పాటించినందుకు.. నియోజకవర్గాల పునర్విభ జనలో లోక్ సభ సీట్లు తగ్గుతున్న వైనాన్ని కూడా స్టాలిన్ రాజకీయ అస్త్రంగా వాడుకోవాలని చూస్తున్నారు.తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# టీమిండియాను మార్చేసిన రోహిత్-కోహ్లీ.. ఒక్క మ్యాచ్‌తో టోటల్ చేంజ్



చాంపియన్స్ ట్రోఫీ-2025లో టీమిండియా దూసుకెళ్తోంది. బ్యాక్ టు బ్యాక్ విక్టరీస్‌తో ప్రత్యర్థులకు డేంజర్ సిగ్నల్స్ పంపిస్తోంది. వరుసగా బంగ్లాదేశ్, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తు చేసి సెమీఫైనల్స్‌కు క్వాలిఫై అయింది భారత్. ఇదే జోరులో తదుపరి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను కూడా ఓడించి.. నాకౌట్‌కు ముందు మరింత ఆత్మవిశ్వాసాన్ని కూటగట్టుకోవాలని చూస్తోంది. ఇంకో రెండు మ్యాచులు నెగ్గితే కప్పు మనదే కాబట్టి ఎక్కడా అలసత్వం, పొరపాట్లకు తావివ్వొద్దని భావిస్తోంది. ఈ తరుణంలో సారథి రోహిత్ శర్మ, సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇతర ఆటగాళ్లలో అగ్గి రాజేస్తున్నారు. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..పక్కా ప్లానింగ్‌తో..ఏ ఆటలోనైనా రికార్డులు, రివార్డులు గురించి ఆలోచించడం సాధారణమే. ఆటగాళ్ల గొప్పతనాన్ని రికార్డులు, స్టాటిస్టిక్స్, అవార్డులు, రివార్డులు, క్రేజ్ ఆధారంగానే అంచనా వేస్తారు. అయితే రోహిత్-కోహ్లీ మాత్రం వీటన్నింటినీ పక్కనపెట్టి జట్టు విజయమే లక్ష్యంగా ముందుకు కదులుతున్నారు. చాంపియన్స్ ట్రోఫీలో వీళ్ల బ్యాటింగే దీనికి నిదర్శనం. ఔట్ అయినా ఫర్వాలేదు ఉన్నంత సేపు టీమ్‌కు మంచి స్టార్ట్ ఇవ్వడం, ప్రత్యర్థి బౌలర్లను డిఫెన్స్‌లోకి నెట్టడమే టార్గెట్‌గా రోహిత్ ఆడుతున్నాడు. అతడు తలచుకుంటే వాటిని బిగ్ స్కోర్స్‌గా మలచడం, కూల్‌గా ఆడుతూ సెంచరీలుగా కన్వర్ట్ చేయొచ్చు. కానీ ఉన్నంత సేపు విధ్వంసం, ఊచకోత కోయడమే ప్లాన్‌గా అతడు బ్యాటింగ్ చేస్తున్నాడు. కప్పు మీదే ఫోకస్‌కోహ్లీ కూడా మైల్‌స్టోన్స్ గురించి పట్టించుకోకుండా పట్టుదలతో క్రీజులో నిలబడుతున్నాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో కూడా సెంచరీపై అతడు పెద్దగా ఆసక్తి కనబర్చినట్లు అనిపించలేదు. అక్షర్ పటేల్ ఆఖర్లో ఎలాగూ గెలుస్తామనే ఉద్దేశంతో వరుసగా స్ట్రైకింగ్ ఇచ్చి సెంచరీ మార్క్‌ను అందుకునేలా ప్రోత్సహించడంతో కోహ్లీ ఆ దిశగా ప్రయత్నించాడు. ఈ మధ్య కాలంలో రోకో జోడీ వరుస వైఫల్యాలతో విమర్శల పాలవుతున్నారు. వాళ్లు కావాలనుకుంటే భారీ స్కోర్లతో క్రిటిక్స్‌కు కౌంటర్ ఇవ్వొచ్చు. కానీ ఆ అవకాశం వస్తున్నా ముందు టీమ్ విజయం, ఆ క్రమంలో కుదిరితే రికార్డులు బ్రేక్ చేయడం అనేలా ఆడుతున్నారు. తమ ఆటతో టీమ్‌లోని ఇతర ఆటగాళ్లకూ అదే అలవాటు చేస్తున్నారు. పర్సనల్ రికార్డుల కంటే టీమ్ గెలుపు, కప్పు కొట్టడమే లక్ష్యంగా ఆడేలా వారిలో అగ్గి పుట్టిస్తున్నారని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. ఇది భారత్‌కు చాలా మందిదని.. లాంగ్ టైమ్‌లో టీమ్‌కు ఎంతో చెబుతున్నారు.

# నన్ను నడిపించేది ఆయనే.. సీక్రెట్ రివీల్ చేసిన హార్దిక్



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మంచి జోరు మీదున్నాడు. వైట్ బాల్ క్రికెట్‌లో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్, ఫీల్డింగ్‌లోనూ కాంట్రిబ్యూషన్ అందిస్తూ టీమ్‌కు తురుపుముక్కగా మారాడు. గతేడాది భారత్ టీ20 వరల్డ్ కప్ గెలుచుకోవడంలో మేజర్ రోల్ పోషించిన పాండ్యా.. ప్రస్తుత చాంపియన్స్ ట్రోఫీలోనూ మెన్ ఇన్ బ్లూను చాంపియన్‌ను చేయాలని భావిస్తున్నాడు. అందుకోసం తన శాయశక్తులా కృషి చేస్తున్నాడు. అలాంటోడు తన సక్సెస్ సీక్రెట్‌తో పాటు డైలీ రొటీన్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. పాండ్యా ఏం అన్నాడంటే..రోజులో 7 సార్లు..పొద్దున లేవగానే హనుమాన్ చాలీసా వింటానని హార్దిక్ అన్నాడు. ఆంజనేయుడే తనను నడిపిస్తున్నాడని చెప్పాడు. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య తాను రోజును ఆరంభిస్తానని.. కనీసం 7 సార్లు హనుమాన్ చాలీసాను వింటానని తెలిపాడు. ఆ తర్వాత ఐస్ వాటర్‌తో స్నానం చేస్తానని.. ఫ్రెషప్ అయ్యాక గంట పాటు యోగా చేస్తానని పేర్కొన్నాడు పాండ్యా. యోగా సెషన్ ముగిశాక గంటన్నర పాటు జిమ్ చేసి.. చివరగా కాసేపు ధ్యానం సాధన చేస్తానన్నాడు. ఫ్యామిలీ టైమ్‌ఫిట్‌నెస్ సెషన్స్ ముగిశాక 45 నిమిషాల పాటు రెస్ట్ తీసుకుంటాడట హార్దిక్. ఆ తర్వాత లంచ్ చేస్తాడట. అది ముగిశాక కుటుంబ సభ్యులు, పిల్లలతో చాలా సేపు గడుపుతాడట. టీవీ చూస్తూ, కుక్కలతో ఆడుకుంటూ ఎంజాయ్ చేస్తాడట. లంచ్ తర్వాత గంట సేపు నిద్రపోవడం తనకు అలవాటు అని హార్దిక్ చెప్పుకొచ్చాడు. సాయంత్రం మరో రెండున్నర గంటల పాటు వర్కౌట్ సెషన్ ఉంటుందని.. ఇది తన డైలీ రొటీన్ అని అతడు షేర్ చేశాడు. రాత్రి 7 గంటలకు ఇంటికి తిరిగొచ్చి కాసేపు పుస్తకాలు చదువుతూ, జర్నల్స్ రాస్తూ గడుపుతాడట హార్దిక్. మ్యాచులు లేని సమయంలో ఇంటి దగ్గర ఉన్నప్పుడు ఈ రొటీన్ ఫాలో అవుతానని వివరించాడు. నైట్ 9.30 గంటలకు ఠంచనుగా నిద్రపోతానని రివీల్ చేశాడు. క్రమశిక్షణ, వర్కౌట్స్, దైవ ధ్యానం.. తన జర్నీలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఇదే తన సీక్రెట్ అన్నాడు.

# చాంపియన్స్ ట్రోఫీ.. 100 మంది పోలీసులపై వేటు.. ఇలాంటివి పాక్‌లోనే సాధ్యం



చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆతిథ్య హక్కులు దక్కడంతో పాకిస్థాన్ ఎగిరి గంతేసింది. భారత్ సహా పలు దేశాలు తమ దగ్గర ఆడేందుకు తిరస్కరించడంతో పరువు పోగొట్టుకున్న వేళ.. ఐసీసీ టోర్నమెంట్ నిర్వహణ అవకాశం దక్కడంతో సంతోషంలో మునిగిపోయింది. కానీ అప్పటి నుంచి ఏదీ పాక్ క్రికెట్‌కు కలసి రావడం లేదు. ఒకవైపు టీమ్ పెర్ఫార్మెన్స్ పడిపోవడం, మరోవైపు పాక్‌కు వచ్చేది లేదని భారత్ కరాఖండీగా చెప్పడంతో పీసీబీకి ఏం చేయాలో పాలుపోలేదు. టోర్నమెంట్ మొదలైనా పాక్ బోర్డును సమస్యలు మాత్రం వదలడం లేదు. తాజాగా ఈ ట్రోఫీ కారణంగా ఏకంగా 100 మంది పోలీసులను సస్పెండ్ చేసే వరకు వెళ్లిందట. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..మాట వినకపోవడంతో..చాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా భద్రతా విధులు నిర్వర్తించేందుకు పంజాబ్ ప్రావిన్స్‌లోని కొందరు పోలీసులు నిరాకరించారట. దీంతో వాళ్లపై అక్కడి సర్కారు వేటు వేసిందని తెలుస్తోంది. వేటు పడిన వాళ్లంతా పోలీసు దళంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్నారని వినిపిస్తోంది. సీటీ-2025 నేపథ్యంలో పలు సందర్భాల్లో వాళ్లకు డ్యూటీ కేటాయించగా.. హాజరుకాలేదని గుర్తించడంతో గవర్నమెంట్ ఈ డెసిషన్ తీసుకుందని సమాచారం. లాహోర్‌లోని గడాఫీ స్టేడియం నుంచి టీమ్స్ బస చేసే హోటల్స్ వరకు ప్లేయర్లకు భద్రతగా ఉండేందుకు పోలీసులను కేటాయించామని.. వాళ్లలో కొందరు హాజరుకాకపోవడంతో వేటు వేశామని పంజాబ్ ప్రావిన్సు ఐజీపీ ఉస్మాన్ అన్వర్ తెలిపారు. రీజన్ అదేనా..పెద్ద సంఖ్యలో పోలీసులు విధులకు అటెండ్ కాకపోవడంపై అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని షాక్ అవుతున్నారు. అయితే భారత్‌తో మ్యాచ్‌లో పాక్ ఓడటం పోలీసులను తీవ్రంగా నిరాశపర్చిందని.. విధులకు వెళ్లకూడదనే డెసిషన్‌కు ఇదీ ఓ కారణమై ఉండొచ్చని వినిపిస్తోంది. సుదీర్ఘ పనిగంటలతో అలసట, ఒత్తిడికి గురవుతున్నారని.. అందుకే విధులకు వెళ్లకూడదనే నిర్ణయం తీసుకున్నారని పాక్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏదేమైనా ఆల్రెడీ టోర్నమెంట్ నుంచి పాక్ టీమ్ బయటకు వచ్చేయడం, అటు భారత్‌పై ఓడటం, టీమిండియా మ్యాచులు తమ దగ్గర కాకుండా దుబాయ్‌లో జరగడం.. ఇలా చాలా విషయాలు అక్కడి పోలీసులను విధులు హాజరు కాకూడదనే నిర్ణయం తీసుకోవడం వెనుక అంటున్నారు.

# నేను బతికేది దాని కోసమే.. అస్సలు వదలను: రోహిత్



భారత సారథి రోహిత్ శర్మ తగ్గేదేలే అంటూ దూసుకెళ్తున్నాడు. అచ్చొచ్చిన వైట్‌బాల్ క్రికెట్‌లో టీమ్‌ను సక్సెస్‌ఫుల్‌గా ముందుకు నడిపిస్తున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో అతడి కెప్టెన్సీలోని మెన్ ఇన్ బ్లూ ఆడిన తొలి 2 మ్యాచుల్లో విజయాలు సాధించి సెమీస్‌కు క్వాలిఫై అయింది. తదుపరి న్యూజిలాండ్ మ్యాచ్ రిజల్ట్‌తో సంబంధం లేకుండా నాకౌట్స్‌కు అర్హత సాధించింది భారత్. సెమీస్, ఫైనల్స్‌లోనూ నెగ్గితే టీమిండియా ఖాతాలో మరో కప్పు వచ్చి చేరుతుంది. అందుకే మెగా టోర్నీ మీద ఫుల్ ఫోకస్ పెట్టాడు హిట్‌మ్యాన్. టీమ్ గెలుపు కోసం వ్యూహాలు పన్నుతూ బిజీబిజీగా ఉన్నాడు.నా సంతోషం అందులోనే..వన్డే వరల్డ్ కప్-2023 కప్‌ను తృటిలో చేజార్చుకుంది భారత్. ఫైనల్ వరకు ఓటమి అనేది లేకుండా దూసుకెళ్లిన రోహిత్ సేన.. తుదిమెట్టుపై జారి కప్పును చేజార్చుకుంది. అందుకే ఈసారి ఆ తప్పిదాలు జరగకూడదని హిట్‌మ్యాన్ భావిస్తున్నాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకోవాల్సిందేనని పంతంతో ఉన్నాడు. ఈ నేపథ్యంలో అతడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తనకు క్రికెట్ తప్ప వేరే ధ్యాస లేదన్నాడు రోహిత్. తాను బతికేదే క్రికెట్ కోసమని తెలిపాడు. ఈ ఆటలోనే తాను సంతోషాన్ని వెతుక్కుంటున్నానని చెప్పుకొచ్చాడు.

బతికేది క్రికెట్ కోసమే'క్రికెటే నాకు సర్వస్వం. నేను బతికేది ఈ ఆట కోసమే. ఈ గేమ్ నాకు సంతోషాన్ని ఇస్తోంది. ఎవరైనా ఆనందాన్ని వద్దనుకుంటారా?' అని రోహిత్ ఎదురు ప్రశ్నించాడు. గేమ్‌ను వదిలి ఉండలేనన్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో భారత్ వరుస విజయాలపై అతడు హర్షం వ్యక్తం చేశాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రెండో మ్యాచ్‌లో ఆడిన తీరుపై హిట్‌మ్యాన్ ప్రశంసల జల్లులు కురిపించాడు. దేశానికి ఆడటం అంటే విరాట్‌కు ఎంతో ప్రేమ అని, టీమ్ కోసం ఏం చేయడానికైనా అతడు సిద్ధంగా ఉంటాడని తెలిపాడు. మ్యాచ్‌ను ఫినిష్ చేయడం కోహ్లీకి మంచి చేస్తుందని, అతడి కాన్ఫిడెన్స్ మరింత పెరుగుతుందన్నాడు రోహిత్.

# 52 ఏళ్ల వయసులోనూ రప్పా రప్పా అంటున్న సచిన్.. ఇదేం ఊచకోత సామి



క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ 52 ఏళ్ల వయసులోనూ తగ్గేదేలే అంటూ దూసుకెళు తున్నాడు. తన బ్యాట్ పవర్ ఏమాత్రం తగ్గలేదని అతడు మరోమారు ప్రూవ్ చేశాడు. జెంటిల్మన్ గేమ్‌కు రిటైర్మెంట్ ఇచ్చి 12 ఏళ్లు కావొస్తున్నా.. పరుగులు చేయాలనే కసి తనలో ఇంకా అలాగే ఉందని అతడు నిరూపించాడు. కుర్రాళ్ల మాదిరిగా క్రీజులో మెరుపు వేగంతో కదులుతూ అతడు కొట్టిన షాట్లు చూసేందుకు రెండు కళ్లు చాలవంటే నమ్మండి. క్రీజులో ఒక రకంగా అతడు డ్యాన్స్ చేస్తూ బౌలర్లను బిత్తరపోయేలా చేశాడు. ఈ వయసులోనూ భారీ షాట్లతో ఊచకోత కోశాడు. దీనికి వేదికగా నిలిచింది ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ టోర్నమెంట్.టార్గెట్‌ను ఊదిపారేసిందిరిటైర్మెంట్ ప్రకటించిన ఆటగాళ్లతో నిర్వహించే ఐఎంఎల్ టోర్నీలో ఇండియా మాస్టర్స్ తరఫున బరిలోకి దిగాడు సచిన్. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ధనాధన్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఆ టీమ్ సంధించిన 132 పరుగుల టార్గెట్‌ను రీచ్ అవడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. 21 బంతుల్లో 5 బౌండరీలు, 1 భారీ సిక్స్‌తో 34 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ గురుకీరత్ సింగ్ మాన్ (35 బంతుల్లో 63 నాటౌట్)తో కలసి తొలి వికెట్‌కు 75 పరుగులు జోడించాడు. ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ (14 బంతుల్లో 27 నాటౌట్) చెలరేగడంతో భారత్ మరో 8 ఓవర్లు ఉండగానే లక్ష్యాన్ని ఉఫ్‌మని ఊదిపారేసింది. బ్యాటింగ్‌తోనే కాదు.. కెప్టెన్సీతోనూ సచిన్ ఆకట్టుకున్నాడు. కాగా, బౌలింగ్‌లో 2 వికెట్లతో రాణించిన పవన్ నేగీకి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# నేను టీమిండియాను తప్పుపట్టలేదు: ప్యాట్ కమిన్స్



ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు దుబాయ్‌లో ఆడిన కారణంగా భారత్‌కు అన్యాయంగా ప్రయోజనం కలిగిందని తానెప్పుడూ అనలేదని ఆస్ట్రేలియా క్రికెటర్ ప్యాట్ కమిన్స్ ఎక్స్ వేదికగా స్పష్టం చేశాడు. తన మాటలను వక్రీక రించారని ఆస్ట్రేలియా మీడియా కోడ్‌క్రికెట్‌పై మండిపడ్డాడు. తానెపుడూ అలా అనలేదని ఎక్స్ వేదికగా స్పందించాడు ప్యా కమిన్స్ ఐసీసీని విమర్శించినట్టు కోడ్‌క్రికెట్ మీడియా సంస్థ ఓ పోస్టులో పేర్కొంది. భారత్‌కు తనకు నచ్చిన వేదికలపై ఆడనివ్వడంతో అన్యాయంగా ప్రయోజనం పొందిందని ప్యాట్ అన్నట్టు కోడ్ క్రికెట్ పేర్కొంది. ఈ మేరకు అతడి వ్యాఖ్యలను కోటేషన్స్‌లో కూడా పెట్టి ఓ ఫొటో షేర్ చేసింది. మిగతా టీంలు మ్యాచ్‌ల కోసం పాకిస్థాన్, దుబాయ్‌ల మధ్య చక్కర్లు కొడుతుంటే భారత్‌కు మాత్రం తన మ్యాచులన్నీ ఒకే వేదికపై ఆడే అవకాశం దక్కిందని కమిన్స్ అన్నట్టు కోడ్ క్రికెట్ పేర్కొంది. ఫలితంగా ఒక్కసారిగా దుమారం రేగింది. ఆ తరువాత కోడ్‌క్రికెట్ ఆ పోస్టును డిలీట్ చేసినప్పటికీ ప్యాట్ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.తొలుత కమిన్స్ తన అభిప్రాయాలను యాహూ ఆస్ట్రేలియాతో పంచుకున్నాడు. "టోర్నీ యథావిధిగా కొనసాగుతుండటం ఆహ్వానించదగ్గ విషయం. కానీ, అన్ని మ్యాచ్‌లు ఒకే వేదికపై ఆడటం భారత్‌కు ప్రయోజనం కలిగిస్తుందన్నది అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికే వాళ్ల టీం బలంగా ఉంది. దీనికి తోడు అన్ని మ్యాచ్‌లు ఒకే వేదికగా ఆడటం ప్రయోజనం కలిగిస్తుంది" అని కామెంట్ చేశాడు.ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీకి పాక్ ఆతిథ్య దేశంగా ఉన్న విషయం తెలిసిందే. పాక్‌తో పాటు దుబాయ్ వేదికగా మ్యాచులు జరుగుతున్నాయి. అయితే, భద్రతా కారణాల రీత్యా పాక్‌లో టీమిండియా ఆడేందుకు బీసీసీఐ అంగీకరించలేదు. దీంతో, భారత్ ఆడే మ్యాచులన్నీ దుబాయ్ వేదికగా జరిగాయి. ఈ నేపథ్యంలో పాట్ కమిన్స్ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.

# 2047 నాటికి భారత ఫార్మా పరిశ్రమ రూ.43 లక్షల కోట్లకు..




హైదరాబాద్ : ప్రపంచానికి జెనరిక్ ఔషధాలు అందించడంలో ముందువరుసలో ఉన్న భారత ఫార్మా రంగం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ), ఇన్నోవేషన్‌పై అధికంగా పెట్టుబడులు పెట్టాలని జీ 20 షెర్పా అమితాబ్ కాంత్ అన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయో ఏషియా సదస్సులో మంగళవారం ప్రధానోపన్యాసం ఇస్తూ ప్రస్తుతం 5,000 కోట్ల డాలర్లున్న (రూ.4.3 లక్షల కోట్లు) భారత ఫార్మా రంగం 2047 నాటికి 50,000 కోట్ల డాలర్లకు (రూ.43 లక్షల కోట్లు) చేరుతుందని అంచనా అని చెప్పారు. ఫార్మా ఎగుమతులు 2019 నాటికి 1,900 కోట్ల డాలర్లుండగా (రూ.1.63 లక్షల కోట్లు) 2024 నాటికి 2,800 కోట్ల డాలర్లకు (రూ.2.41 లక్షల కోట్లు) చేరాయన్నారు. ఔషధ పరిశోధన, ఉత్పత్తిలో భారతదేశ సామర్థ్యాలేమిటన్నది కొవిడ్-19 సమయంలో ప్రపంచానికి తెలిసిందని ఆయన చెప్పారు. ఔషధాల ఉత్పత్తిలో పరిమాణపరంగా మన దేశం ప్రపంచంలో మూడో స్థానంలోను, విలువపరంగా 12వ స్థానంలోను నిలుస్తోందని తెలిపారు. అమెరికాలో వినియోగించే చేసే ప్రతి మూడు ఔషధాల్లో ఒకటి, బ్రిటన్‌లో ప్రతి నాలుగింటిలోనూ ఒకటి భారత్‌లో ఉత్పత్తి అవుతున్నవేనని కాంత్ చెప్పారు.బయోసిమిలర్స్‌కు మంచి అవకాశాలుప్రపంచంలో నాన్ కమ్యూనికబుల్ వ్యాధు లు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో మన ఔషధ కంపెనీలు బయోలాజికల్స్, బయో సిమిలర్స్‌పై దృష్టి సారించాలని కాంత్ సూచించారు. 2030 నాటికి ఈ వ్యాధులు మరింతగా విజృంభిస్తాయన్న అంచనాల నడుమ మన ఫార్మా కంపెనీలకు చక్కని వృద్ధి అవకాశాలున్న ఈ విభాగంపై దృష్టి సారించాలని సూచించారు మన ఫార్మా కంపెనీలు కేవలం తయారీ దారులుగా కాకుండా ఇన్నోవేటర్లుగా ఎదగాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పారు. అయితే ఇలాంటి పెట్టుబడుల్లో రిస్క్ అధికంగా ఉంటుందంటూ ఇందుకు కంపెనీలు ముందుకు రావాలంటే అభివృద్ధి దశలోని ఔషధాలు, ఆర్ అండ్ డీ వ్యయాలపై ప్రభుత్వం అవసరమని సూచించారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# నాగచైతన్య - నాని కాంబోలో మిస్ అయిన బ్లాక్‌బస్టర్



అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం తండేల్ సినిమా విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. పరిశ్రమలోకి అడుగుపెట్టిన 15 సంవత్సరాల తర్వాత తొలిసారి రూ.100 కోట్ల మార్క్ ఉన్న చిత్రాన్ని అందుకున్నారు. సినిమాలో నాగచైతన్య, సాయిపల్లవి పోటీపడి నటించారు. నిజ జీవితంలోని సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కి ఘనవిజయాన్ని నమోదు చేసింది.దీంతోప్పా శాటిలైట్ హక్కులు, ఓటీటీ హక్కుల ద్వారా నిర్మాత అల్లు అరవింద్ భారీ లాభాలను ఆర్జించారు. ప్రస్తుతం కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను చేయబోతున్నారు.

అనుకోకుండా మిస్ అయిందినేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా తిరుగులేని విజయాలతో దూసుకుపోతున్నారు. తాజాగా విడుదలైన హిట్ 3 ట్రైలర్ విశేషంగా ఆకట్టుకుంది. స్టార్ హీరోల తర్వాత స్థానాల్లో నాని, విజయ్ దేవరకొండ, నాగచైతన్య, రామ్ పోతినేని కొనసాగుతున్నారు. ఈ నలుగురిలో ఏ ఇద్దరితో మల్టీస్టారర్ చేసినా బ్లాక్ బస్టర్ అవడం ఖాయమని సినీ విశ్లేషకులు చెబుతుంటారు. అలాగే నాగచైతన్య–నాని కాంబినేషన్ లో రావాల్సిన ఓ సినిమా మిస్ అయింది.

నాగచైతన్య – సునీల్ కాంబినేషన్ లో తడాఖా సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. చైతన్య కెరీర్ లో ఈ సినిమా అతి పెద్ద విజయాన్ని నమోదు చేసింది.వాస్తవానికి ఈ సినిమాలో ముందుగా సునీల్ కు బదులు నానిని అనుకున్నారు. అప్పుడు నానికి ఇప్పుడున్నంత క్రేజ్ లేదు. డేట్లు ఖాళీలేకపోవడంతో సినిమా కథ నచ్చినప్పటికీ చేయడానికి వీలుపడలేదు. దీంతో నానికి బదులుగా దర్శకుడు డాలీ సునీల్ ను తీసుకున్నారు. ఈ చిత్రం ఘనవిజయాన్ని అందుకుంది. అలా నాగచైతన్య– నాని కాంబినేషన లో సినిమా మిస్ అయింది. ఇప్పుడు ఇద్దరూ కలిసి సినిమా చేయడం కష్టమని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఓవర్సీస్ లో నాని మార్కెట్ మహేష్ బాబు, తారక్, అల్లు అర్జున్, ప్రభాస్ రేంజ్ లో ఉంది. ఇటువంటి తరుణంలో మల్టీస్టారర్ చేయడానికి నాని ఒప్పుకుంటాడా? అనేది సందేహమే అంటున్నాయి .

## ‘అలవైకుంఠపురములో’ నుంచి తీసేస్తున్నారు



2020 సంవత్సరంలో ‘అలవైకుంఠ పురములో’ ఓ సంచలనమే సృష్టించింది. ఈ సినిమా పాటలు దేశాల సరిహద్దులు దాటి తెలుగు రాని విదేశీయులతోనూ స్టెప్పులేయించాయి. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టింది.కరోనా ప్రభావంతో థియేటర్లన్నీ మూతపడ్డా బన్నీ సినిమా మాత్రం రికార్డులు తిరగరాసింది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో సౌత్ లో అత్యధికంగా చూసిన సినిమాల్లో టాప్–10 చిత్రాలను ఆ సంస్థ ప్రకటించింది. అయితే నెట్ ఫ్లిక్స్ నుంచి ఈ సినిమా తీసేస్తున్నారనే వార్త బయిటకు వచ్చి షాక్ ఇచ్చింది. ఫిబ్రవరి నెల 27 వరకూ మాత్రమే ‘నెట్ ఫ్లిక్స్’లో అల వైకుంఠపురంలో సినిమా అందుబాటులో ఉంటుంది.

## వైరల్ గా మారిన ‘డ్రాగన్’ ప్రదీప్ ట్వీట్!



ప్రదీప్ రంగనాథన్. ఈ పేరు కోలీవుడ్ లో కొంతకాలం పాటు యాదికుంటాది. ఎందుకంటే... షార్ట్ ఫిల్మ్ మేకర్ గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత దర్శకుడిగా ఎదిగాడు ప్రదీప్ రంగనాథన్. అంతేకాదు... తన రెండో సినిమాకే స్వీయ దర్శకత్వంలో హీరోగానూ నటించాడు. ఆ సినిమా తెలుగులో డబ్ కావడమే కాదు... హిందీలో రీమేక్ అయ్యింది. విశేషం ఏమంటే... ఆ హిందీ మూవీలో అటు ఆమీర్ ఖాన్ కొడుకు, ఇటు శ్రీదేవి కూతురు హీరోహీరోయిన్లుగా నటించారు. అదే ‘లవ్ యాపా’%ప్రదీప్ రంగనాథన్ దర్శకత్వం వహించిన మొదటి సినిమా ‘కోమలి’. రవి మోహన్ హీరోగా నటించిన ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్. ఇది మంచి విజయం సాధించింది. దర్శకుడు ప్రదీప్ లో మంచి నటుడు కూడా ఉన్నాడు. అందుకే రెండో సినిమా ‘లవ్ టుడే’ (%వాశీజవ్ శీఘుఎ%) లో తనే హీరోగా నటించాడు. అది సూపర్ డూపర్ హిట్ అయ్యింది. దాంతో తెలుగులో డబ్ చేయడంతో పాటు, దానిని హిందీలో ‘లవ్ యాపా’ రీమేక్ చేశారు. హిందీ మూవీకి ప్రదీప్ రంగనాథన్ దర్శకత్వం వహించకపోయినా... నిర్మాణ భాగస్వామిగా ఉన్నాడు. బట్... ఈ మూవీ ఉత్తరాది ప్రేక్షకులను మెప్పించడంలో విఫలమైంది. సో... నిర్మాతగా ప్రదీప్ ఫెయిల్యూర్ ను మూటగట్టుకున్నాడు. చిత్రం ఏమిటంటే... ఆ తర్వాత రెండు వారాలకే వచ్చిన ‘డ్రాగన్’లో ప్రదీప్ రంగనాథన్ తిరిగి హీరోగా నటించాడు. ఇది తెలుగు, తమిళ భాషల్లో ఒకేరోజు విడుదలై, సూపర్ డూపర్ రెస్పాన్స్ సంపాదించుకుంది. సో... ‘లవ్ యాపా’ ఫెయిల్యూర్ ను మర్చిపోతూ ప్రదీప్ రంగనాథన్ ఇప్పుడీ సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్నాడు.చిత్రం ఏమంటే... ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమా విజయాన్ని ఆస్వాదించడం వెనుక మరో ప్రత్యేక కారణం ఉంది. అది ధనుష్ లింక్ అయ్యి ఉంది. ప్రదీప్ రంగనాథన్ కు నటుడు ధనుష్ అంటే ఎంతో అభిమానం.

# సందీప్ కిషన్ 30వ సినిమా ఎలా ఉందంటే..



కొంతకాలంగా సందీప్ కిషన్ సీరియస్ చిత్రాలు చేస్తున్నాడు. ఏదీ కూడా సరైన విజయం అందించలేదు. తాజాగా ఆయన నటించిన 30వ చిత్రం మజాకా. ‘ధమాకా’ తర్వాత త్రినాథరావు నక్కిన దర్శకత్వం వహించి చిత్రమిది. రావు రమేష్ కీలక పాత్ర పోషిండం, మన్మథుడు ఫేం అన్షు రీ ఎంట్రీ ఇవ్వడంతో సినిమాకు హైప్ వచ్చింది. శివరాత్రి సందర్భంగా ప్రేక్షకుల ముందుకొచ్చింది సినిమా. మరీ చిత్రం ఎలా ఉంది? సందీప్‌కు హిట్ ఇచ్చిందా.. ప్రేక్షకులకు మజా పంచిందా? అన్నది చూద్దాం.కథ:వెంకటరమణ (రావు రమేష్), కృష్ణ (సందీప్ కిషన్) తండ్రీ కొడుకులు. కృష్ణ పుట్టుకతోనే తల్లి మరణిస్తుంది. దాంతో ఇంట్లో ఆడదిక్కు లేకుండా పోతుంది. ఇద్దరూ బ్యాచిలర్స్‌గా జీవితం సాగిస్తుంటారు. ఎలాగైనా తన కొడుక్కి పెళ్లి చేసి ఇంట్లో ఓ ఫ్యామిలీ ఫొటోని చూసుకోవాలనేది వెంకటరమణ ఆశ. కానీ, ఎవ్వరూ అమ్మాయిని ఇవ్వడానికి ముందుకు రారు. వెంకటరమణ పెళ్లి చేసుకుంటే అన్ని సమస్యలు తీరుతాయనే సలహా ఇస్తారు సన్నిహితులు. దాంతో ఆయన పెళ్లి ప్లాన్ చేస్తుండగా యశోద (అన్షు) తారసపడుతుంది. లేటు వయసులో ఆమె ప్రేమలో మునిగి తేలుతుంటాడు రమణ. తనయుడు కృష్ణ కూడా మీరా ప్రేమలో పడతాడు. అలా తండ్రీ కొడుకులు ఇద్దరూ ప్రేమలేఖలు అంటూ ఆ ఇద్దరి చుట్టూ చక్కర్లు కొడుతుంటారు. ఒకరి ప్రేమ గురించి మరొకరికి ఎప్పుడు తెలిసింది?ఈ రెండు జంటల ప్రేమకథల్లో ఎలాంటి ట్విస్ట్‌లున్నాయి? అంతా ఓకే అయ్యాక పెళ్లికి ఎలాంటి చిక్కులు ఎదురయ్యాయి. పగతో రగిలిపోయే భార్గవ్ వర్మ (మురళీశర్మ)కీ, ఈ తండ్రీ కొడుకులకీ మధ్య సంబంధం ఏమిటి? అన్నది కథ.తమకంటూ ఓ ఫ్యామిలీ ఉండాలని, గ్రూప్ ఫోటో గోడ మీద ఉండాలని తపన పడే తండ్రి కొడుకుల కథ ఇది. రమణ, కృష్ణ.. ఎస్ అజయ్‌కు తమ స్టోరీ చెప్పడంతో కథ మొదలవుతుంది. అక్కడే అసలు విషయంలోకి తీసుకెళ్లాడు. ఒక్కొక్కరు ప్రేమకథలు మొదలుపెట్టాక అక్కడున్న కంటెంట్‌ను బట్టి హ్యూమర్ పండాలి కానీ.. అది జరగలేదు. తండ్రీ కొడుకుల ప్రేమకథల్ని ప్యారలల్‌గా తీసుకెళ్తూ ఫస్టాఫ్ నడిపించాడు దర్శకుడు. ఒకరి ప్రేమకథ మరొకరికి తెలిసిపోవడం, ఆ తర్వాత వచ్చే ప్రేమలేఖల ఎపిసోడ్, భార్గవ్ వర్మ పగ, ప్రతీకారం నేపథ్యంలో వచ్చే సన్నివేశాలతో సినిమా సరదాగా సాగిపోతుంది. రాత్రిళ్లు కూర్చుని తండ్రీ కొడుకులు పోటీపడి ప్రేమలేఖలు రాసుకోవడం, ఇద్దరూ తాము మనసిచ్చిన వాళ్ల కోసం గోడలు దూకడం, బస్సుల్లో ఫాలో కావడం.. వంటి సన్నివేశాలు తెరపై ఎంత సరదాగా ఉంటాయో.., డోస్ ఎక్కువైతే అంతే ఓవర్‌గానూ ఉంటుంది. ఇందులో తండ్రీ కొడుకుల మధ్య కొన్ని సన్నివేశాలు అలాగే సాగాయి. అక్కడ లాజిక్ గురించి ఆలోచించకపోతే సరదాగా నవ్వుకోవచ్చు. విరామానికి ముందు వచ్చే సన్నివేశాలు ఇంట్రెస్ట్ కలిగిస్తాయి. ఇంటర్వెల్ ట్విస్ట్ కారణంగా తండ్రి కొడుకుల కథ కాస్త మేనత్త మేనకోడలు వార్ ట్రాక్ గా మారిపోతుంది. అప్పటివరకూ ఓ ఎమోషన్‌తో కంటిన్యూ అయిన ప్రేక్షకుడి ఏదో వెలితిగా అనిపిస్తుంది. అక్కడ కాన్‌ఫ్లిక్ట్ కూడా చాలా అర్టిఫీషియల్‌గా ఉంటుంది. ఆ ఇద్దరి మధ్య వార్‌కి రీజన్ బలంగా ఉండదు. దాంతో ఫస్టాఫ్‌లో ఉన్న ఫన్ సెకెండాఫ్‌లో మిస్ అయింది. ఇక క్లైమాక్స్ అంతా ఎమోషన్ మీదే నడిపించారు. రావు రమేష్, రీతూ వర్మ మధ్య వచ్చే గజ్జెలు శబ్దం సీన్ వర్క్ అవుట్ అయ్యింది. దాన్ని బాగా తీర్చిదిద్దారు.. అప్పటి వరకూ నవ్వించిన రావు రమేష్, అక్కడికి వచ్చే సరికి ఎమోషన్ పండించారు. అక్కడ రావు రమేశ్ అనుభవం ఎంతో ఉపయోగపడింది. ముఖ్యంగా రావు రమేష్, అన్షు ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ తేలిపోతుంది. అనకాపల్లి పెళ్లి, విజయనగరం డెత్ సీన్ సినిమాకు సాగదీతగా నిలిచింది. బలవంతంగా ఆ సన్నివేశాలు ఇరికించినట్లు అనిపిస్తుంది. రావు రమేష్, అన్షు లేచిపోయే సీన్ వర్కవుట్ కాలేదు. ఈ ఎపిసోడ్స్ పర్ఫెక్ట్‌గా ప్లాన్ చేసుంటే సెకెండాఫ్ కూడా బావుండేది. భావోద్వేగం, వినోదం రెండు కలగలిపిన లైన్ ఇది. దీనిని ఫుల్ లెంగ్త్ స్టోరీగా తీర్చిదిద్దడంలో రచయిత, దర్శకుడు తడబడ్డారు.

# తెలుగులో తొలి సైన్స్ ఫిక్షన్ ‘దొరికితే దొంగలు’






తెలుగు చిత్రసీమలో తొలి సైంటిఫిక్ ఫిక్షన్ గా నిలచిన చిత్రం ‘దొరికితే దొంగలు’. యన్టీఆర్ జమున జంటగా రూపొందిన ఈ చిత్రం అరవై ఏళ్ళ క్రితం భలేగా అలరించింది. ఆ యేడాది యన్టీఆర్ నటించిన 12 చిత్రాలు విడుదల కాగా, అందులో 8 సినిమాలు డైరెక్ట్ గా శతదినోత్సవం జరుపుకున్నాయి. మిగిలిన నాలుగు చిత్రాలు కూడా మంచి ఆదరణ పొందాయి. అందులో సైంటిఫిక్ ఫిక్షన్ గా రూపొందిన ‘దొరికితే దొంగలు’ కూడా ఉంది.వైవిధ్యమైన కథాంశం వినిపిస్తే చాలు నటరత్న యన్టీఆర్ మరో మాట లేకుండా సదరు ప్రాజెక్ట్ కు ఓకే చెప్పేవారు. అప్పటి దాకా తెలుగులో వెలుగు చూడని సైంటిఫిక్ ఫిక్షన్ తో రూపొందిన ‘దొరికితే దొంగలు’ చిత్రాన్ని అలాగే అంగీకరించారు యన్టీఆర్. పి.సుబ్రహ్మణ్యం దర్శకత్వంలో చందమామ ఫిలిమ్స్ పతాకంపై డి.యల్. నారాయణ ‘దొరికితే దొంగలు’ నిర్మించారు... ఈ చిత్రం 1965 ఫిబ్రవరి 26న జనం ముందు నిలచింది. కథ ఏమిటంటే – ఇద్దరు శాస్త్రవేత్తల్లో ఒకరేమో ప్రాచీనపద్ధతుల్లో ప్రయోగాలు చేస్తూంటే, మరొకరు ఆధునిక మార్గాల్లో ఎక్స్పెరిమెంట్స్ నిర్వహిస్తూంటారు. వీరిద్దరి మధ్య కథ సాగుతున్నా దేశద్రోహులను పట్టుకొనే పనిలో ఉన్న సి.ఐ.డి.లు ఓ ఆడ, ఓ మగ ప్రధాన పాత్రలు పోషిస్తారు.మొదట్లో వారిమధ్య కీచులాటలు సాగినా, చివరకు వారిద్దరూ ప్రేమించుకుంటారు.వారే దేశద్రోహులను పట్టుకోవడం జరుగుతుంది. ఆ జంటను ప్రభుత్వం సత్కరించడంతో కథ ముగుస్తుంది.అంతకు ముందు మన దేశంలో ‘మిస్టర్ ఎక్స్ ఇన్ బాంబే’ వంటి సైంటిఫిక్ ఫిక్షన్స్ వచ్చాయి. కిశోర్ కుమార్ హీరోగా వచ్చిన ఆ సినిమాలోనే ఆకాశంలో ఎగురుతూ సాగే ఓ డ్యుయట్ ఉంటుంది. దాని స్ఫూర్తితోనే ‘దొరికితే దొంగలు’లోనూ ఓ యుగళ గీతం తెరకెక్కింది.’దొరికితే దొంగలు’లో మనుషులు మాయమై పోవడం, ఓ మందు ప్రభావం వల్ల గాల్లోకి ఎగరడం వంటి అంశాలు చోటుచేసుకొని భలేగా అలరించాయి. ఆరుద్ర, దాశరథి, సి.నారాయణ రెడ్డి పాటలు పలికించగా యస్.రాజేశ్వరరావు స్వరకల్పన చేశారు. ఈ సైంటిఫిక్ ఫిక్షన్ లో సంప్రదాయ గీతాలు కూడా చోటు చేసుకోవడం విశేషం! ఇందులోని “శ్రీవేంకటేశా... ఈశా... శేషాద్రిశిఖరవాసా... “ సాంగ్ ఈ నాటికీ భక్త కోటిని మురిపిస్తూ ఉంటుంది.‘దొరికితే దొంగలు’ చిత్రం మంచి ఆదరణ పొందింది. ఈ చిత్రం విడుదలైన వారానికే యన్టీఆర్, జమున జంటగా నటించిన జానపద చిత్రం ‘మంగమ్మశపథం’ జనం ముందు నిలచింది. దాంతో ప్రేక్షకులు అటువైపు కూడా పరుగులు తీశారు. ఆ ఉరుకుల పరుగుల మధ్య ‘దొరికితే దొంగలు’ నేరుగా 70 రోజుల దాకానే థియేటర్లలో సాగింది. నిర్మాత డి.యల్. కు మాత్రం మంచి లాభాలనే చూపించిందీ చిత్రం. తరువాతి రోజుల్లో కృష్ణ ‘అఖండుడు’, బాలకృష్ణ ‘ఆదిత్య 369’ వంటి సైంటిఫిక్ ఫిక్షన్స్ కు స్ఫూర్తిగా నిలచింది.యన్టీఆర్ నటవారసుడు బాలకృష్ణ నటించిన ‘ఆదిత్య 369’ కేవలం సైంటిఫిక్ ఫిక్షన్ కాకుండా మరో అడుగు ముందుకేసి హిస్టారికల్ ఫాంటసీని జత చేసుకుంది.

ఆ తరహా చిత్రం ఇప్పటి దాకా రాలేదు. త్వరలోనే ‘ఆదిత్య 369’ రీ–రిలీజ్ కానుంది. ఏది ఏమైనా అరవై ఏళ్ళ నాటి ‘దొరికితే దొంగలు’ అప్పట్లో ఎంతగానో అలరించింది. రిపీట్ రన్స్ లోనూ మురిపించింది.

## ఫస్ట్ లవ్ ని మర్చిపోను అంటున్న సమంత.. మొత్తానికి ఓపెన్ అయ్యిందిగా



కుందనపు బొమ్మ “సమంత”.. చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకొని స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది. తనదైన అందం, అభినయంతో ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేసుకున్న సామ్ ప్రస్తుతం వరుస సినిమాలు, వెబ్ సిరీస్ లలో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది. అక్కినేని నాగ చైతన్య సరసన “ఏ మాయ చేసావే” సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ భామ.. స్టార్ హీరోలు అందరి సరసన నటించింది. ప్రస్తుతం తెలుగులో ఎక్కువగా సినిమాలు చేయకపోయినా.. హిందీలో, హాలీవుడ్ లో పలు సినిమాలు, సిరీస్ ల లలో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది.అయితే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సామ్ తన ఫస్ట్ లవ్ గురించి కీలక వ్యాఖ్యలు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీంతో అందరూ ఆమె నాగచైతన్య గురించి ఇన్నాళ్ళకు ఓపెన్ అయ్యింది అనుకుంటూ తెగ సెర్చ్ చేసేస్తున్నారు. సోషల్ మీడియాలో సైతం సమంత చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి.నాగ చైతన్యతో విడాకుల తర్వాత ప్రొఫెషనల్ లైఫ్ కంటే కూడా పర్సనల్ లైఫ్ విషయాలతోనే సమంత నిత్యం వార్తల్లో నిలుస్తూ వచ్చారు. ఆమె కారణంగానే విడాకులు జరిగాయి అంటూ పలు పుకార్లు వచ్చాయి. ఆ తర్వాత ఆమె అనారోగ్యం కారణంగా సినిమాలకు కొంచెం గ్యాప్ ఇవ్వడం.. తెలుగులో సినిమాలు తగ్గించి బాలీవుడ్, హాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉంటున్నారు. ఇక రీసెంట్ గానే నాగ చైతన్య మళ్లీ వివాహం చేసుకోవడం.. ఇప్పుడు ఫస్ట్ లవ్ అంటూ సామ్ కామెంట్స్ చేయడం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది.

ఇంతకీ సామ్ ఏం చెప్పిందంటే..నా ఫస్ట్ లవ్ ఎప్పటికీ సినిమాలే..నటిస్తాను.

## షాకింగ్, అలాంటి పాత్రలో పూజ హెగ్డే



టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే ఆ మధ్యన వరస ఫ్లాఫ్ లతో గ్యాప్ వచ్చింది కానీ ఇప్పుడు మళ్లీ బిజీ అవుతోంది. ప్రస్తుతం తమిళ, హిందీ సినిమాలతో బిజీగా ఉంది. ఇటీవలే దేవా మూవీలో షాహిద్ కపూర్ సరసన కనిపించిన ఆమెకు మంచి మార్కులే పడ్డాయి.

ఇప్పుడు ఆమె సూర్య సరసన “రెట్రో” చిత్రంలో డిగ్లామ్ రోల్ చేస్తోంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ ని బట్టి ఆమె ఆ చిత్రంలో సగటు మిడిల్ క్లాస్ అమ్మాయి పాత్రలో మెంపించబోతోందని అర్థమవుతోంది. ఇక ఒక కొత్త సినిమాలో ఆమె మూగమ్మాయిగా కనిపించనుందని సమాచారం. ఆ సినిమా ఏమిటిఆ సినిమా మరేదో కాదు “కాంచన 4. రాఘవ లారెన్స్ వరసపెట్టి కాంచన సినిమాలు తీస్తూ వస్తున్నారు. మళ్ళీ అదే సిరీస్ లో నాలుగో సినిమా తీస్తున్నాడు. ఈ “కాంచన 4పూజా హెగ్డేకి ప్రధాన పాత్ర దక్కింది.ఇందులోనే ఆమె మూగ, చెవిటి యువతిగా కనిపిస్తుందట. ఈ పాత్ర ఆమెకి ఛాలెంజ్ అని కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. నవంబరులో చిత్రీకరణ ప్రారంభించి, వచ్చే ఏడాది వేసవిలో సినిమాని రిలీజ్ చేయాలను కుంటున్నారు. రాఘవా లారెన్స్ హీరోగా రమేశ్ వర్మ దర్శకత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచరస్ మూవీ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే.

# ఇష్టమైన ఇంటిని ఖాళీ చేసి, అద్దె ఇంట్లోకి షారుఖ్ ఖాన్, మన్నత్ ను కింగ్ ఖాన్ ఎందుకు వదిలేశాడు



షారుఖ్ ఖాన్, ఆయన కుటుంబం పాలి హిల్ కు మకాం మారుస్తున్నారు. నిర్మాత వాసు భగ్నాని నిర్మించిన ఒక అద్భుతమైన నివాసంలో నాలుగు అంతస్తులను నటుడు అద్దెకు తీసుకున్నారు.సంవత్సరానికి రూ. 2.90 కోట్లు అద్దె చెల్లించనున్నారు. ఈ డ్యూప్లెక్స్ ఫ్లాట్స్ పూజా కాసా భవనంలో ఉన్నాయి.మన్నత్ రూపురేఖలు మారుస్తుండటంతో,టెర్రస్ పై కనిపించే ప్రత్యేకమైన రూపాన్ని చూడలేకపోతున్నామని అభిమానులు బాధపడుతున్నారు. అవును, మీరు సరిగ్గానే చదివారు. ఖాన్స్ పాలి హిల్ లోని విలాసవంతమైన డ్యూప్లెక్స్ ఇంటికి షారుఖ్ ఖాన్ ఫ్యామిలీతో షిఫ్ట్ అవుతున్నారు. మన్నత్ ఇంటిని బాగు చేయించబోతున్నారట. మే నెలలో ఈ పనులు స్టార్ట్అవుతాయి. అయితే దాదాపు రెండేళ్ళు ఈ పనులు కొనసాగనున్నట్టు తెలుస్తోంది. మన్నతో ఇంటిని రీ మోడలింగ్ చేసే పనుల్లో భాగంగా మరో రెండు అంతస్తులు కట్టబోతున్నారట. షారుఖ్ ఖాన్ భార్య గౌరీ ఖాన్ ఇంటీరియర్ డిజైనర్ కావగంతో తన ఇంటికి కావల్సిన ప్లాన్ ఆమె ముందు సిద్ధం చేసుకున్నారట. ఇక నవంబర్ 2024లో మహారాష్ట్ర కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ నుండి ఈ నిర్మాణం కోసం క్లియరెన్స్ కూడా అప్లై చేశారని తెలుస్తోంది. మన్నత్ రూపురేఖలు మారుస్తుండటంతో, పై ఒక గతంల్ ఉన్న ఓ ప్రత్యేక గదిని తీసివేయబోతున్నారు. అయితే ఈ విషయంలో ఆయన ఫ్యాన్స బాధపడుతున్నారు. ఎందుకంటే ఈ ప్రత్యేకమైన టెర్రస్ పైకి వచ్చి షారుఖ్ ఖాన్ అప్పుడప్పుడు తన ఫ్యాన్స్ ను కలుస్తుంటారు. ఆ నిర్మాణం కూల్చేస్తే.. అభిమానులు షారుఖ్ ను చూడటం కుదరదు కదా. అందుకే వారు ఫీల్ అవుతున్నారు.

ఇక షారుఖ్ ఖాన్ తను అద్దెకు తీసుకున్న ఇంటికి నెలకు రూ. 24.15 లక్షలు చెల్లిస్తారని సమాచారం. మొత్తంగా ఏడాదికి 3 కోట్ల వరకూ రెంట్ ను ఆయన పే చేయబోతున్నారట. లీజు ఒప్పందాలు 36 నెలలు (మూడు సంవత్సరాలు) ఉంటాయి. ఫ్లాట్లలో ఒకటి నేరుగా జాకీ భగ్నాని నుండి లీజుకు తీసుకోబడింది, మరొకటి జాకీ, దీప్షికా దేశ్ ముఖ్ నుంచి తీసుకున్నట్టు సమాచారం.

2023లో వరుసగా మూడు విజయాలతో రికార్డు బ్రేక్ చేశాడు. ఇక 2024లో సైలెంట్ అయిపోయిన షారుఖ్ ఖాన్.. ప్రస్తుతం ‘కింగ్’ షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నాడు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656